ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్ర వారం, ఫిబ్రవరి 18, 2011

పద్నాల్గవ సమావేశము, సంపుటము I , నంబరు. 1

వికృతి నామ సం. మాఘ శు. 15

**FRIDAY, THE 18TH FEBRUARY, 2011**

**FOURTEENTH SESSION, VOLUME I, NO.1**

**29 MAGH, 1932 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి<br>శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు<br>శ్రీ ఎమ్. విజయరాజు<br>శ్రీ హెచ్.ఎ. షఫీ<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | ః | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## శుక్రవారం, ఫిబ్రవరి 18, 2011

### విషయ సూచిక


1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. 17-2-1011 నాడు గవర్నరుగారు బడ్జెట్ ప్రసంగం చేసే సమయంలో జరిగిన సంఘటన గురించి.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

5. గవర్నరుగారిపై శాసనసభలో ప్రసంగసమయంలో జరిగిన దాడికి సంబంధించి తీర్మానం

6. గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానం.


* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**
**2011, ఫిబ్రవరి 18వ తేది, శుక్రవారం**
**పధ్నాల్గవ సమావేశపు మొదటి రోజు**
**(సభ ఉదయం 10.00 గంటలకు 'వందేమాతరం' గీతాలాపనతో ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

- - -

MR. CHAIRMAN: Now, Question Hour.

The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding the need to discuss about the failure of Government in payment of tuition fee and scholarships to students as directed by Supreme Court is disallowed.

The second adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu and others regarding the need to take immediate steps by the Government for reimbursement of fees to the poor students is disallowed.

The third adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to discuss about payment of tuition fees and scholarships to students is disallowed.

The fourth and the last adjournment motion notice given by Sri Naradasu Laxman Rao Garu regarding the need to adopt a resolution by the Legislature for separate Telangana State is disallowed.

Mr. Puvvada Nageswara Rao: Sir, please take my adjournment motion.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : అధ్యక్షా, మేము వాయిదా తీర్మానం ఇచ్చాము. రాష్ట్రంలో ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ చేయాలని సుప్రీం కోర్ట్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. 24 లక్షల మంది విద్యారులు ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి ఉన్నారు. సుప్రీంకోర్ట్ స్పష్టమైన ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది ప్రభుత్వం దీనికి సంబంధించి వాయిదా అడిగినప్పుడు సుప్రీం కోర్ట్ ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ చెల్లించాలని మరొక్కసారి చెప్పడం జరిగింది. ఇంజనీరింగ్ కాలేజీలవారికి ఫీజు రీఇంబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వల్ల 24 వ తేదీ నుండి మూసి వేస్తామని చెప్పడం జరిగింది. కాలేజీలు నడిపే పరిస్థితి లేదు. ఐదారు నెలల నుండి జీతాలు లేవన్నారు. విద్యా సంవత్సరం పోయే పరిస్థితి ఉంది. ఒక్కసారి కమిట్ అయిన తరువాత దానిని పూర్తి చేయవలసిన ఆబ్లిగేషన్ ప్రభుత్వం మీద ఉంది. 24 లక్షల మంది విద్యార్థుల విద్యా సంవత్సరం పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి ఉంది. దయచేసి క్వశ్చన్ అవర్‌ని ఎడ్జర్న్ చేసి, దీని మీద చర్చ చేపట్టి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటనతో ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ( ఖమ్మం ) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం అత్యవసర సమస్య మీద చర్చించాలి. ఉన్నటువంటి అజెండాని పక్కనపెట్టి ఉపకార వేతనాలు, ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ అంశం మీద ఈ రోజు చర్చించాలని మేము నోటీసు ఇచ్చాము. దానిని హృదయం ఉంటే, ఎలా చేయాలని కోరుతున్నాను. మాకు ఈ విషయం మీద మాట్లాడడానికి అవకాశం ఇస్తే, ఆంధ్ర దేశ ప్రజలకు ఉపయోగపడుతుంది. సుమారు 25 లక్షల మంది విద్యార్థులకు ఈ ప్రభుత్వం బకాయి పడింది. దాదాపు రూ.4,000 కోట్లు విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజుకి సంబంధించిన అంశం.

సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చినా ప్రభుత్వం కదలడం లేదు. బడ్జెట్‌లో రూ.1,13,000 కోట్లు పెట్టామని అంటున్నారు. 23వ తేదీకి చేస్తామని అంటున్నారు. బడ్జట్‌లో కేటాయించిన డబ్బును పేద విద్యార్ధులకు చేర్చడం ఆందోళనకరంగా తయారయింది. ఈ అంశం మీద చర్చ చేయకుండా మరొక అంశాన్ని చర్చకు చేపట్టడం న్యాయం కాదు.

(గౌరవసభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు "ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి, తెలంగాణా రాష్ట్రం ప్రకటించాలని" ప్లకార్డును చూపిస్తూ నినాదాలు చేయసాగారు )

శ్రీ ఎన్. లక్ష్మణరావు (కరీంనగర్) ః అధ్యక్షా, మేము నోటీసు ఇచ్చాము. క్వశ్చన్ అవర్ వాయిదా వేసి చర్చను చేపట్టండి.......

CHAIRMAN: sorry, I am not allowing anybody including the Adjournment Motions. Nothing will go on record. Laxman Rao Garu please take your seat. Please don't waste the time of the House. నిన్న జరిగింది కదా. కాలు విరగొట్టారు. ఫ్రాక్చర్ అయింది. బ్యాండేజ్ కట్టుకొని వచ్చాము. I can understand your power of arguments and this House is only to use power of arguments not for play-cards.

శ్రీ దాచూరి రామిరెడ్డి ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు )ః అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన మీద అందరం విచారాన్ని వ్యక్తపరుస్తున్నాము. ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ మీద నిన్న బిఏసిలో చర్చించాము. దానిని మొదటి ఐట మ్‌గా పెట్టుకున్నాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( నల్గొండ )ః అధ్యక్షా, మా అభిప్రాయాన్ని చెప్పనివ్వండి. రెండు నిమిషాలు అవకాశం ఇవ్వండి. వాయిదా తీర్మానాన్ని ఇచ్చాము.

మిస్టర్ ఛైర్మన్ః వాయిదా తీర్మానాన్ని నా ఛాంబర్స్‌లో డిస్ అలౌ చేసాను.

శ్రీ దాచూరి రామిరెడ్డిః అది మామూలే కదా. మేము చెప్పేది వినండి.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఎందుకు అలౌ చేయరాదో దానికి వారు ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకుంటారు. వారికి అవకాశం ఇవ్వండి.

శ్రీ వట్టి వసంతకుమార్ ( ఉంగుటూరు, ) ః అధ్యక్షా, పువ్వాడ నాగేశ్వరరావు మాట్లాడినప్పుడు, హృదయం ఉంటే అలౌ చేయండని అన్నారు. రూల్ ప్రకారంగా డిసలౌ చేస్తే హృదయం లేదనే భావన వస్తుందా? దాడి వీరభద్రరావుగారు ఎందుకు డిస్‌లౌ చేసారో చెప్పమంటున్నారు. అటువంటి ప్రిసిడెంట్స్ ఎక్కడా లేదు. Sir, your ruling is the ultimate one and every one has to oblige it.

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వం అనేది కంటిన్యూస్ ప్రాసెస్. ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకున్నప్పుడు అమలు చేయవలసిన బాధ్యత తరువాత ప్రభుత్వానికి వస్తుంది. కొన్ని సంస్కరణలు తీసివేస్తే ఫర వాలేదు. కానీ విద్యార్ధులు కళాశాలల్లో చేరి తిండి లేక, పరీక్షలకు ఫీజు కట్టలేక బాధపడుతుంటే మేము ఇష్టం వచ్చినప్పుడు ఇస్తామని ప్రభుత్వం అనడం సరైనది కాదు. ఖచ్చితంగా ఫీజు రీఇంబర్స్‌మెంట్ మీద మంత్రిగారు స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని కోరుతున్నాము. లేనట్లయితే చర్చకు ఎలౌ చేయండి.

ఉ.10.10

మిస్టర్ ఛైర్మన్ ః నేను చర్చకు అనుమితిస్తానని చెప్పాను కదా.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః  అధ్యక్షా, లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ విషయంలో తగిన విధంగా చర్చించకపోతే విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. "ఎన్నికల ముందు వరాలు, ఎన్నికల తరువాత మోసాలు" అనే పద్ధతి ప్రస్తుతం కొనసాగుతుంది. ఈరోజు విద్యార్థుల పరిస్థితి ఏమీ బాగా లేదు కాబట్టి దీనిపై సీరియస్‌గా సభలో చర్చించాల్సిన అవసరం ఉంది. ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ చేయకుండా ఉంటే కాలేజీలు మూసి వేస్తాం, చదువు చెప్పం అని ప్రయివేటు కాలేజీ యాజమాన్యాలు కాడి ఎత్తి వేస్తే విద్యార్థుల భవిష్యత్తు ఏమి కావాలి?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (కల్యాణదుర్గం  )ః అధ్యక్షా, ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్‌గురించి  గౌరవ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేస్తున్నాను. ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్‌పై చర్చకు ఇచ్చిన  వాయిదా తీర్మానాన్ని అంగీకరించాల్సిన అవసరం లేదు. 25 లక్షల మంది విద్యార్థుల ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన కమిట్‌మెంట్ ఏదైతే ఉందో..  దానికి మేము  పూర్తి బద్ధులమై ఉన్నామని తెలియజేస్తున్నాను. రూ.1000కోట్లు విడుదల చేయడానికి ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది. మిగిలిన మొత్తాన్ని కూడా త్వరలో  ఇవ్వడం జరుగుతుంది. అర్హులైన ఏ ఒక్క విద్యార్థిని కూడా తగ్గించడమనేది లేదు.  ఎన్నికల ముందు వరాలు, ఎన్నికల తరువాత మోసాలు అనే పదాలు  వాడనవసరం లేదు. మా ప్రభుత్వం ప్రారంభించిన  ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని ఖచ్చితంగా ముందుకు తీసుకువెళ్తాం. దీనిలో సభ్యులకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదు. విద్యార్థుల ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్‌పై చర్చించడానికి బీఏసీలో కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిపై మీరు ఎప్పుడు సమయాన్ని కేటాయిస్తే, అప్పుడు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనిపై  ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ సభ్యులకు, విద్యార్థులకు ప్రభుత్వం తరపున ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.  ఒక రోజు అటో, ఇటో తప్పిస్తే, ప్రభుత్వం ఇచ్చిన కమిట్‌మెంట్‌కు వెనుకకు పోయే సమస్యే లేదు. ప్రతి పేద విద్యార్థిని కూడా చదివించే బాధ్యత ఈ ప్రభుత్వానిది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, మంత్రి గారు తమరు ఎప్పుడు సమయాన్ని కేటాయిస్తే అప్పుడు చర్చించడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉందన్నారు కాబట్టి దయచేసి ఇప్పుడే క్వశ్చన్ అవర్‌ను వాయిదా వేసి,  ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ గురించి చర్చకు స్వీకరించాలని కోరుతున్నాం. మేము కూడా సిద్ధంగా ఉన్నాం.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు తెలివైన వారే. కాదని నేను అనడం లేదు. ఆ తెలివిని మా మీద ప్రయోగిస్తే ఎలా? డిస్కషన్ అన్నాం కాని, దానిని ఇప్పుడే ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదా వేసి చర్చించాలంటే ప్రభుత్వం స్టేట్‌మెంట్ తయారుచేసుకోవాలి కదా!  అధ్యక్షా, వారి  మీద వారే వాయిదా తీర్మానాలను పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. మేము ఆ పని చేయం. వాయిదా తీర్మానాన్ని అంగీకరించేటంత సీను లేదు కాబట్టి, క్వశ్చన్ అవర్‌ను కొనసాగించండి. మీరు ఇచ్చే సమయాన్ని బట్టి చర్చించడానికి ప్రభుత్వం  సిద్ధంగా ఉంది. మీరు ఈ రోజు కాని, రేపు కాని ఎప్పుడు నిర్ణయించినా సంబంధిత మంత్రి గారికి కూడా తెలియజేస్తాను. తరువాత, నిన్న శాసన సభలో జరిగిన సంఘటనల మీద గౌరవ సభ్యులు నోటీసు కూడా ఇవ్వడం జరిగింది. సభ్యుల గౌరవానికి సంబంధించినది కాబట్టి, చాలా ముఖ్యమైన అంశమని సభ్యులందరూ భావిస్తున్నారు. Please take a decision.

మిస్టర్ ఛైర్మన్ : రఘువీరారెడ్డి గారూ, నిన్నటి సంఘటనను మీరు మెన్షన్ చేశారు కాబట్టి I want to make a statement with the consent of the august House only about the touching the incident. It is a mockery of the Democracy, where the people resort to force and not the reason. We have to distinguish between the power of arguments and the arguments of power where the force is used physically. The Parliament and the Legislative Bodies places, where people speaks not to use force not to articulate problems and not to insult the Constitutional Institutions like the Governor, Speaker, Chairman of the Council which amounts to insulting the people who have elected them and send them to the Parliament and the Legislative Bodies which are the august Houses. Thereby, insulting the faith in Constitutional values and amounts to abusing the Freedom of Speech and expression. Yesterday's brutal attack was a criminal assault on the Governor as an Institution and as a person and various other Presiding Officers including myself and the Deputy Speaker. This is a most anti-democratic unethical and most barbaric behavior. It is a solemn occasion where we have to show utmost respect to the sacred values enshrined in our constitution. Yesterday's incident in the Joint Session is a very shameful act and it is a bad day in the Legislature History.

(షేమ్, షేమ్ అని ట్రెజరీ బెంచెస్ నుండి నినాదాలు)

CHAIRMAN: One short announcement, I have to acquaint the House that on 17th February 2011 the Governor was pleased to address the Members of both the Houses of Legislature and the true copy of the address has been laid on the table of the House. Second thing, I have to announce to the House that amendments to the motion of thanks addressed by the Governor will be received by Secretary to Legislature till 2.00 PM on February 18, 2011.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, డెమోక్రటిక్ ఇన్‌స్టిట్యూషన్స్ తమ బాధ్యతను నిర్వర్తించాలి తప్ప ఇతర రకాలైన అలవాట్లను చొప్పించి ప్రజాస్వామ్య ప్రక్రియను ఆపుచేయవద్దని నిన్న జరిగిన ఘటనల మీద ఆవేదన చెందుతూ ఇచ్చినటువంటి మీ తీర్పుతో మేమంతా మనసా, వాచా అంగీకరిస్తున్నాం.

(హర్షధ్వానాలు)

నిన్నటి రోజున శాసన సభ లోపల జరిగిన సంఘటనకు మేము ప్రత్యక్ష సాక్షులం. నిన్నటి రోజునే బయట కూడా జరిగిన సంఘటనను ప్రత్యక్షంగా కాకపోయినా తరువాత వెళ్లి తెలుసుకున్నాం. తోటి సభ్యులను గౌరవప్రదంగా చూచుకోవాల్సిన బాధ్యత సభ్యులందరిపై ఉంది. సభ్యుల హక్కులను రక్షించమని మేము మిమ్ములను ఎలాగైతే అడుగుతామో, ఆ రైట్స్‌ను ప్రొటెక్ట్ చేసే విషయంలో మా బాధ్యత కూడా కొంత ఉంది. దురదృష్టవశాత్తు, నిన్న కొంతమంది సభ్యులు తమ బాధ్యతను విస్మరించి తోటి సభ్యుల యెడల అమర్యాదగా ప్రవర్తించారు. డెమోక్రటిక్ ఇనిస్టిట్యూషన్‌లో ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు వచ్చాయని మీరు వాడిన పదం కరెక్ట్. ఇటువంటి పరిస్థితులను ఎప్పుడూ చూడలేదు. గత 30, 40 సంవత్సరాల నుండి ఏదో రకంగా శాసన సభ, శాసన మండలి సమావేశాలలో పాల్గొనే అవకాశం వచ్చింది. పెద్దలు, మహానుభావులు చెప్పినటువంటి వాటిని నేర్చుకోవడానికి ప్రయత్నం చేసిన వారిలో నేను కూడా ఒకడిని. మీ ఆవేదనను పూర్తిగా అర్థం చేసుకుంటున్నాము. నిన్న జరిగిన సంఘటనను ముక్త కంఠంతో ఖండిస్తున్నాము. సభ్యులకు ఎప్పుడైనా జ్ఞానోదయం కలిగినట్లయితే, సగౌరంగా క్షమాపణ తెలియజేస్తే బాగుంటుంది. తరువాత, బాధతో ఉన్న గౌరవ సభ్యులను కూడా ఓదార్చడానికి తగిన చర్యలు తీసుకోవాలి. మీకు తగిలిన గాయం కూడా చాలా బాధాకరమైనది. మీకు తగిలిన గాయం వ్యక్తిగతంగా తగిలిన గాయం లాగా భావించడం లేదు. డెమోక్రటిక్ ఇనిస్టిట్యూషన్ యొక్క కర్తవ్యాన్ని నిర్వర్తించే సందర్భంగా జరిగినటువంటి అంశంగా భావించి ఓర్చుకొని మీరు త్వరగా కోలుకోవాలని కోరుతున్నాను. అలాగే, దానిని మీరు మనస్సులో పెట్టుకోకుండా, మీ కర్తవ్యాన్ని నిర్వహించడంలో

కార్యోన్ముఖులు  కావాలనే అభిప్రాయంతో ఉన్నాము. నిన్న జరిగిన సంఘటన ఎవరూ కోరుకున్నటువంటిది కాదు కాబట్టి ఖండిస్తున్నాము. ఎవరు చేసినా అటువంటి చర్యలు  ఖండించతగినవి. ఈ విషయంపై మీతో ఏకీభవిస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ, అంతగా  పోడియం మీదకు రావడానికి గవర్నర్ కాని, నేను కాని, డెప్యూటీ స్పీకర్ కాని ఫ్యాక్షనిస్టులం కాదు కదా. గౌరవ సభ్యులు  మాట్లాడవచ్చు, టైం ఇస్తారు. That is only address. గవర్నరు గారు అడ్రస్ మొదలు పెట్టిన అర నిమిషానికే  మొదటి పేజీ కూడా పూర్తి కాకముందే వారంతా ఒకేసారి పోడియం పైకి రావడం అంటే.. ఏదైనా ముందుగా ప్లాన్ చేసుకు వచ్చినట్లు ఉంది.  కాని, అక్కడ  అంత అవసరం లేదంటాను నేను.  మనం సావధానంగా, శాంతియుతంగా సభను నడుపుకోవాలి.  1977 వ సంవత్సరంలో పెద్దలు సుందరయ్య, గౌతు లచ్చన్న వంటి వారు  సభలో  నాలుగు మాటలు చెప్పి  నిరసన వ్యక్తం చేసి బయటకు వెళ్లేవారు. అంతగా బాధ ఉంటే కాగితాలు చించేంతవరకు మాత్రమే  ఉంది కాని, పుస్తకాలు విసిరి వేయడం అనేది ఎప్పుడూ జరగలేదు. అంతటితో ఊరుకోకుండా.. మైక్ విరగగొట్టడానికి ప్రయత్నిస్తే, దానిని ఆపడానికి మైక్‌ను నేను పట్టుకుంటే దాని కడ్డీ నా చేతికి వచ్చింది. మైక్ వాళ్లు తీసుకుపోయారు. అంతటితో కూడా ఊరుకోలేదు. క్రింద పరచిన కార్పెట్‌ను బలంగా లాగారు.  కార్పెట్‌ను లాగాలంటే చాలా బలాన్ని ఉపయోగించాలి. అంత అవసరమా అనేది నా బాధ. గౌరవ సభ్యులు తమ బాధను వెలిబుచ్చవచ్చు. గౌరవ సభ అనేది కురుక్షేత్రం, యుద్ధ రంగం కాదు కదా. అది ధర్మ క్షేత్రం. సభ్యులు నాలుగు మాటలు మాట్లాడాలి.  ఈ విధంగా ప్రవర్తిస్తే ప్రజలు మన గురించి ఏమనుకుంటారు? అందుకని నేను చెప్పేది..  you use your power of arguments not physical powers,  ఆ బాధతోనే ఉన్నాను. అక్కడకు వచ్చిన వాళ్లు, మనం రోజూ కలిసి తిరిగే వాళ్లమే. ఆ ఇంగితం, ఆ మినిట్‌లో I can understand that provoke. అదే పనిగా ఇక్కడ నుండి, అక్కడి నుండి రావడం, అదేదో పద్మవ్యూహంలో చేసినట్లు  సభను దిగ్బంధనం చేయడం.   అదే నా బాధ.

ఉ.10.20

ఎవరికైనా ఆవేశమొస్తుంది. They will loose temper. క్షణికావేశము కాసేపు ఉంటుంది తరువాత పోతుంది, అంతేగానీ అరగంట సేపు ఈ విధంగా చేయడం బాగుండలేదు.  అనేకమంది స్వాతంత్ర్య సమర యోధులు, పెద్దలు మహాత్మాగాంధీ వంటి వారు సంపాదించి పెట్టిన స్వాతంత్ర్యాన్ని మనం కాపాడుకోవాలి. ఇంతకుముందు ఎప్పుడూ ఈ విధంగా జరగలేదు.  This is the first time. పోడియం వరకూ వచ్చారు.   అంత చేయవలసిన అవసరం లేదని చెబుతున్నాను. గౌరవ సభ్యులు నా మీద ఉన్నటువంటి  అభిమానంతో వింటున్నారు. మీరు చెప్పినదానిని నేను వింటున్నాను.  ఏదైనా మనం give and take పద్ధతిలో వెడుతున్నాము. నిన్న నేను, డిప్యూటీ స్పీకర్‌గారు వెళ్లి గవర్నర్ గారిని కలిసినప్పుడు ఆయన చాలా బాధ పడుతూ కనిపించారు.  నేనేం చేశాను అని ఆయన  మాతో అన్న మాటలు ఏమిటంటే :  "మనమంతా ఒక కుటుంబం. ఉభయ సభలు, నేను కలిసి ఉన్నప్పుడే  నా కుటుంబం, నా కుటుంబంలో మీకు జరిగినా నాకు బాధ, నాకు జరిగినా మీకు బాధ.  మనమంతా ఒక ఫ్యామిలీ అనుకోండి అన్నారు."  In so many words, I said that I convey to the Members of the House tomorrow, when they met.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : ( నెల్లూరు)  నిన్న జరిగిన సంఘటన ప్రజాస్వామ్యంలో అమానుషమైనది.  నిన్న జరిగిన దానికి బాధ్యులు ఎవరో చర్చించి, తగు నిర్ణయం తీసుకోవాలి.

(గౌరవ సభ్యులు శ్రీ గిడుగు రుద్రరాజు, శ్రీమతి మజ్జి శారద, శ్రీ రుద్రరాజు పద్మరాజు, శ్రీ తిరుమల శ్రీనివాసులు తదితరులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి తగిన చర్యలు తీసుకోవాలి అని అనసాగారు.)

SRI TIRUMALA SRINIVASULU : It is a planned attack on the Governor.

మిస్టర్ ఛైర్మన్ : దానిపైన ఎన్క్వైరీ జరిగి, రిపోర్టు వస్తుంది. ఈ విషయమై, both the Houses are concerned and everybody is concerned. I can agree with your feelings. తప్పకుండా చర్యలు తీసుకుంటాము. కాబట్టి ఈ సభ యొక్క ప్రతిష్టను, మర్యాదను, స్టేటస్ను I shall keep it up.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన మీద తమరు వెలిబుచ్చిన అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాము సార్. నిన్న టిడిఎల్పి సమావేశంలో కూడా మా నాయకులు శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు ఈ విషయాన్ని ఖండించడం జరిగింది. ఇటువంటి సంఘటన సరైనది కాదు అని వారు హెచ్చరించడం కూడా జరిగింది. ఇతర రాష్ట్రాల శాసనసభలలో జరగడం విన్నాము కానీ, మన రాష్ట్రంలో ఈ విధంగా జరగడం ఇదే మొదటిసారి, ఇదే ఆఖరుసారి కావాలని మా అభిలాష. ఏదేమైనప్పటికీ ఇది ప్రజాస్వామిక చరిత్రలో మాయని మచ్చ. ఇటువంటివి పునరావృతం కాకూడదని మేము కోరుకుంటున్నాము. ఇక్కడ రెండు సంఘటనలు ఉన్నాయి. హౌజ్లోపల జరిగినది ఒకటి, బయట జరిగిన సంఘటన మరొకటి. సభలో గవర్నర్గారు కాబినెట్ తయారు చేసినటువంటి ప్రసంగాన్ని చదువుతున్నప్పుడు జరిగినటువంటి సంఘటని ఆయన మీద ప్రత్యేకమైన గ్రడ్జ్ పెట్టుకొని చేసినట్లుగా అనిపించింది తప్ప రొటీన్గా అనిపించ లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది ఖండించతగిన విషయం. గవర్నర్ను సేప్గోట్ చేయవలసిన అవసరం లేదనిపిస్తోంది. Governor is the constitutional authority of the State. రాజ్యాంగ అధినేతన అగౌరవపరచడం భావ్యం కాదు.

CHAIRMAN: It is a constitutional duty of the Governor to go and address the Joint Session. Moreover, it is the constitutional duty of the Chairman to be with him when address is going on.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, నిరసన తెలియపరచడానికి గాను, గతంలో ప్రసంగ ప్రతులను చింపడం, అవసరమైతే పోడియం వరకు వెళ్లడం వరకూ పరిమితమయ్యాయి. కానీ, ఫిజికల్గా డయాస్ ఎక్కడం ఇదే మొదటిసారి. ఇందుకు మేము విచారిస్తున్నాము. ఛైర్మన్గా తమరు కూడా చాలా రిస్క్ తీసుకొని వారిని ప్రివెంట్ చేయడాన్ని మేము గమనించాము సార్. మీకు కూడా కాలికి గాయమైనందుకు మేమందరమూ చింతిస్తున్నాము. సభలో ఈ విధంగా జరిగిన విషయాన్ని మేమందరమూ ఖండిస్తున్నాము.

రెండవ విషయం సభ బయట జరిగింది. గౌరవ శాసన సభ సభ్యులు డా. జయప్రకాష్ నారాయణ గారిమీద, అలాగే శాసన మండలి సభ్యులు శ్రీ పాలడుగు వెంకట్రావుగారి మీద, డిప్యూటీ ఛైర్మన్ శ్రీ జానీగారి మీద ఇటువంటి దాడులు జరగడం దురదృష్టకరం. మన ప్రజాస్వామ్యంలో మనకు వాక్స్వాతంత్ర్యం ఉంది. మన అభిప్రాయాలు మనం వెలిబుచ్చితే ప్రత్యర్థులు కొడతారు అనేటువంటి ఆందోళనని, భయాన్ని సభ్యుల మనసులలో కలిగించడం సరైనటువంటి విధానం కాదు. ఈ విధమైనటువంటి దౌర్జన్యాలవల్ల, ఇటువంటి ఉద్యమాలకు ప్రజలనుండి ఎటువంటి

సానుభూతి ఉండదు. సభ వెలుపల గౌరవ సభ్యులు శ్రీ జయప్రకాష్ నారాయణ గారు మాట్లాడుతూంటే, ఉద్యమంలో బాధ్యత కలిగినటువంటి మరొక గౌరవ సభ్యులు ఈ విధంగా ప్రవర్తిస్తే ఎలా? గాంధీ గారిని అనుసరించి ఉద్యమం చేస్తామని పిలుపునిచ్చారు. ఆ పిలుపు ఎక్కడికి పోయిందో తెలియదు. వాళ్లే కొట్టండిరా, తన్నండిరా అంటే ఇంతకంటే అన్యాయమేముంది సార్? నాయకులే ఈ విధమైన filthy language హౌజ్‌లో మాట్లాడుతుంటే ప్రజలకు ఏమి సమాధానం చెప్పగలము? ప్రజా ప్రతినిధులకు శాసనసభ తాలూకు ప్రిమిసెస్‌లో రక్షణ లేకపోతే బయట ప్రజలకు మనం ఏ విధంగా మొహం చూపించగలము? కాబట్టి, బయట జరిగిన సంఘటనపై కూడా మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. దీనిపై సరైన చర్యలు తీసుకోవాలి. ఏది ఏమైనా ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకూడదు అని భావిస్తున్నాను. అవసరమైతే ఉభయ సభలతో కలిపి ఒక కమిటీని కానిస్టిట్యూట్ చెయ్యండి. భవిష్యత్తులో ఇటువంటి చర్యలు జరగకుండా చూడవలసిన బాధ్యత మనకున్నది. గత నాలుగు రోజులనుండి మేము గవర్నర్‌ను ఆపుచేస్తాము సభను జరగనివ్వము అంటుంటే మరి శాసన సభ గానీ, ఇంటలిజెన్స్ శాఖ గానీ ఇందుకు సంబ ంధించి సరైన చర్యలు తీసుకోనివ్వలేదని నేను భావిస్తున్నాను. కనీసం వెంటనే మార్షల్స్ వచ్చి ఉంటే కొంత ప్రివెంట్ చేసి ఉండేవాళ్లు. అలా కాకుండా తమరు పిలిస్తే తప్ప మార్షల్స్ రాలేదు. వాళ్లు లేట్ చెయ్యడం వల్ల కూడా ఇంత జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మార్షల్స్ బాగా పనిచేశారని సమర్థించుకుంటే అలాగే చేసుకోండి. Let me speak first. Don't prevent me. నన్ను మాట్లాడనివ్వండి. సార్, నేను కూడా ప్రత్యక్ష సాక్షినే. మీద వచ్చి పడిపోతుంటే ఏ మార్షల్ వచ్చి పట్టుకున్నారండీ? లేట్ అయినతరువాత డయాస్ ఎక్కిన తరువాత వచ్చారు. డయాస్ ఎలా ఎక్కారండీ? చుట్టూ కాపలా కాయలేరా? ఇంటలిజెన్స్ ఏమయింది? ఇంత ఫెయిల్యూర్ అయితే ఎలా? కానిస్టిట్యూషనల్ అథారిటీ వచ్చి ఉభయసభలను అడ్రస్ చెయ్యబోతున్నారు, ఉభయ సభల అధిపతులు సమావేశంలో ఉన్నారు. వాళ్లని ప్రొటెక్ట్ చెయ్యలేని పరిస్థితులలో స్టాఫ్ ఉంటే ఎలాగండీ? దానిపై భవిష్యత్తులో ఏ విధమైన చర్యలు చేపట్టాలనే విషయమై ఎగ్జామిన్ చెయ్యాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ. 10.30

SRI T.G.V. KRISHNA REDDY: I am giving a notice, Sir. Let me tell in the House that it is a privilege issue. I will give notice of what has happened yesterday.

CHAIRMAN: I will take a note of it. (శ్రీ పాలడుగు వెంకట్రావుగారిని ఉద్దేశించి మాట్లాడుతూ), వెంకట్రావుగారు ఈ ఇష్యూని కండెన్స్ చేసే వరకే పెట్టుకుందాము. రిపోర్టును call for చేశాము. రిపోర్టు వచ్చాక, దానిని పరిశీలించిన తరువాత ఒక మీటింగ్ పెట్టి, అందరితో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాము. ఇది పెద్దల సభ కాబట్టి, ప్రజాస్వామ్య విలువలను మనం కాపాడాలి. వాటి ప్రమాణాలను నిలబెట్టాలి. మనది పెద్దల సభ అనిపించుకోవాలన్నప్పుడు, ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు వాటిని కండెన్స్ చేస్తూ, దానిని మాత్రమే చూస్తాము. తరువాత వీటికి సంబంధించి రిపోర్టు వస్తుంది. అప్పుడు దాని మీద చర్చిద్దాము.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, తప్పకుండా వీటి మీద చర్చిద్దాము. మేమందరం ప్రత్యక్షంగా నిన్న జరిగిన సంఘటనను చూశాము. ఎవరో వచ్చి ఎంక్వైరీ చేసి రిపోర్టు ఇచ్చిన దాని మీద మనం చర్చిద్దామా? మా అందరి ఐ విట్‌నెస్ ఉంది కాబట్టి ఇప్పుడు చర్చిస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ ః రాధాకృష్ణయ్యగారూ, ఇది అందరికీ తెలుసు, సభలో పద్మరాజుగారు, మీరు, మిగిలిన సభ్యులందరూ అక్కడ ఉన్నారు కాబట్టే దీని మీద చర్చించవలసిన అవసరం లేదు.

(సభలో శ్రీమతి మజ్జి శారద, శ్రీ గిడుగు రుద్ర రాజు, శ్రీ రుద్రరాజు పద్మరాజు, శ్రీ జి. తిప్పేస్వామి, శ్రీ తిరుమల శ్రీనివాసులు తదితర సభ్యులు తమ స్థానాలలో నిలబడి ' జరిగిన సంఘటనకు సంబంధించి ప్రివిలేజ్ మోషన్ వెయ్యాలి 'అని అన్నారు.)

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః (తూర్పు గోదావరి) సార్, మీరు గానీ, స్పీకర్ గారు గానీ, ఆ సమయంలో సంఘటనలకు సంబంధించిన వారు చేసిన విన్యాసాలు, చర్యలు, వీటికి సంబంధించి తప్పకుండా ప్రివిలేజ్ మోషన్ వేయాలి.

మిస్టర్ ఛైర్మన్ ః ఇక్కడ ఎంక్వైరీ అవసరం లేదు, ఫ్లోర్ ఆఫ్ ది హౌస్ ....

శ్రీ గిడుగు రుద్రరాజు ః దీని మీద యాక్షన్ తీసుకోవాలి సార్.

మిస్టర్ ఛైర్మన్ ః అది కాదు, దానిని కండెన్స్ చేశాము కదా. దయచేసి అందరూ కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః ఇటువంటి దుర్ఘటన ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎప్పుడైనా జరిగిందా? అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః సార్, గౌరవ ప్రతిపక్ష నాయకులు, పువ్వాడ నాగేశ్వరరావు గారు కూడా మాట్లాడారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ. ఇందులో పెద్దలు పాలడుగు వెంకట్రావు గారు, నోటీసు ఇచ్చిన సభ్యులందరూ కూడా మాట్లాడడానికి ఒక టైం ఫిక్స్ చేసి అందరికీ అవకాశం కల్పించండి.

మిస్టర్ ఛైర్మన్ ః అందరికీ చెప్పేదేమంటే, ఎథిక్స్ కమిటీ ఇంఛార్జ్ వారే ఉన్నారు, వారే ఆర్గ్యూ చేశారు. We are not going to the names and we are not going to anything. జరిగిన సంఘటనకు సంబంధించి మనమందరం తీవ్రంగా నిరసిస్తున్నాము, ఖండిస్తున్నాము, అంతవరకే మనం చూడాలి.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, అన్ని పార్టీలకు సంబంధించిన వారికి అవకాశం ఇవ్వండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః మాకు కూడా రెండు నిముషాలు సమయం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ ః (శ్రీ చేరుపల్లి సీతారాములను ఉద్దేశించి) ఏదన్నా అభిప్రాయం ఉంటే, అది చెప్పాలి. మీరు ఏం మాట్లాడతారో తెలుసు కదా. వీరభద్రరావుగారు అన్నీ మాట్లాడారు కదా.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః సార్, అందరికీ అవకాశం ఇవ్వండి.

శ్రీ పాలడుగు వెంకట్రావు (కృష్ణా)ః అధ్యక్షా, మీరు వ్యక్తపరచిన అభిప్రాయాలతో మేమంతా అంగీకరిస్తున్నాము. నిన్న జరిగిన సంఘటన విషయమై ఇది ఆంధ్ర దేశానికి ప్రథమ పౌరుడుగా ఉన్నటువంటి గవర్నరుగారికి జరిగిన తీవ్రమైన అవమానం. మొత్తం ఎనిమిది కోట్ల మంది ప్రజలకు సంబంధించి చేసిన అడ్రస్‌ను దౌర్జన్య వాతావరణంలో దానిని జరగనీయకుండా, పార్టీల అభిప్రాయాలకు సంబంధం లేకుండా, చివరకు గవర్నరు గారి స్థానానికి డిక్టేటరుగా ఉండే దశకు చేరుకుంది. ఆంధ్ర దేశంలో శాసన సభ, శాసన మండలి వచ్చిన తరువాత ఆ సభ్యులు వారి పేర్లు నేను చెప్పను, ఎందుకంటే వారు ఇక్కడ లేరు కాబట్టి, సభలో వాళ్లు చేసిన డాన్స్, గవర్నరు గారే చూడాలన్నట్లు, స్టేజీ మీద ఎక్కి, కాగితాలు చించెయ్యడం, అక్కడ నుండి కాగితాలను విసరడం, బూతులు మాట్లాడడం జరిగింది. మీరు మీ వయసుకు మించి ప్రయత్నం చేసినా దానిని ఆపలేకపోయారు. మైకుకు సంబంధించిన బాక్సును కూడా విరగగొట్టారు, ఇది మంచి పద్ధతి కాదు. ఇలాంటి దశలో మన దేశానికి ప్రజాస్వామ్య విలువలు ఏమి ఉంటాయి? ఇది నేను అనడం లేదు, ప్రపంచం చెబుతోంది. ఎవరైతే ప్రజాస్వామ్యం కావాలని కోరుకుంటున్నారో, వారు ప్రజాస్వామ్యవాదులుగా ఉండకపోతే, ముబారక్‌కు పట్టిన గతే పడుతుందని అందరూ చెబుతున్నారు. వీటి మీద మూడు, నాలుగు ఆర్టికల్స్ కూడా వచ్చాయి. మనం అసమర్థులము, మనం సభను నడుపుకోలేము. మార్షల్స్ లేకపోతే మనం చేయలేము. కాబట్టి మమ్మల్ని బయట పోలీసు వాళ్లు వచ్చి లాగేస్తే తప్ప, మేము మనుషులంగా బయట ఉండలేమని చెప్పే పరిస్థితులలో వాళ్లు లాగించుకున్నారు. ఆ లాగించుకోవడానికి కూడా కెమేరాలు రావాలి, అందులో ఆంధ్ర దేశంలో ఉన్న ప్రజలందరూ వాటిని చూస్తే, మా వాడు బాగా అల్లరి చేశాడు అని చెప్పుకోవాలనేటటువంటి దశ దాకా వాళ్లు వెళ్ళారు. చివరకు డిప్యూటీ స్పీకర్‌గారిని, మిమ్మల్ని, గవర్నరుగారిని హేళన చేయడమే కాకుండా, దౌర్జన్యవాదులను కూడా తీసుకు వచ్చారు. సభ లోపల జరిగిన సంఘటనను దాదాపు 20, 30 సార్లు చూశాను, అందులో కాగితాలు చించడం వరకు చూశాను గానీ, ఈ రకంగా అమానుషంగా, అందరినీ అవమాన పరచే దశలో నేను ఎప్పుడూ కూడా చూడలేదు. గతంలో నాగిరెడ్డి గారితోనూ, సుందరయ్యగారితోనూ సభను చూశాను గానీ, ఎప్పుడూ ఈ విధంగా జరగలేదు. ప్రస్తుతం జరిగిన సంఘటనకు సంబంధించి అసెంబ్లీలోను, శాసన మండలిలో ఉన్నటువంటి సభ్యులందరూ దొంగలని, వాళ్ళల్లో వాళ్లే మాట్లాడుకుని బయటకు వెళ్ళిపోతున్నారు, కానీ బయటన ఉన్న మన సంగతి ఏమిటని ప్రజలందరూ అనుకుంటున్నారు. మాకు స్వేచ్ఛా పౌరులుగా హైదరాబాదులో గానీ, ఆంధ్రప్రదేశ్‌లో గానీ ఉండడానికి అవకాశం ఉందా? మీ గతే ఇలా ఉన్నప్పుడు, వెయ్యి మంది పోలీసులను కాపలాగా పెట్టినా, అసలు మీ బ్రతుకు ఏమిటని అందరూ మమ్మల్ని అడుగుతున్నారు. కాబట్టి మేము కోరేదేమిటంటే, మీరు ఇచ్చినటువంటి తీర్మానానికి ఎటువంటి అభ్యంతరం లేదు కానీ, మీరు ఇచ్చే హామీ ఏమిటి? బయట ఉన్న పౌరుల పరిస్థితి ఏమిటి? మీ మీద దౌర్జన్యం చేసిన మనుషులు బయట సమాజం మీద దౌర్జన్యం చేయడం లేదా? అని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. సమాజంలో అరాచకం చేస్తున్న వ్యక్తులను మీరు శాసన సభలోనూ, శాసన మండలిలోనూ కూర్చోబెట్టుకుంటారా అని అడుగుతున్నాను. ప్రజాస్వామ్యం బ్రతకాలంటే, ప్రజాస్వామ్యాన్ని రక్షించే ధైర్యం కూడా మనకు కావాలి. అటువంటి ఫోర్సును ఉపయోగించవలసిన అవసరం వస్తుంది. బంగారాన్ని కాపాడాలంటే, పదిమంది కాపలా కాయవలసిన పరిస్థితి వస్తుంది. అదేవిధంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే పరిస్థితి వచ్చింది కాబట్టి, దానిని కాపాడుకోవడం కోసం మనమందరం కూడా ఎటువంటి ప్రాణత్యాగానికైనా సిద్ధపడాలి. నిన్న జరిగిన సంఘటనలో ఎవరైతే సభలోకి వచ్చి స్లోగన్స్ ఇచ్చారో, దౌర్జన్యానికి కారణమయ్యారో, ఎవరైతే పిచ్చి మాటలు మాట్లాడారో, వారందరిపై తగిన చర్యలు తీసుకోవాలని మొట్టమొదటగా మిమ్మల్ని అడుగుతున్నాను. మీరు వారిపై తగిన చర్యలు తీసుకోకపోతే, సభ్య సమాజం మమ్మల్ని అడుగుతోంది, అమెరికా నుంచి తదితర ప్రాంతాల నుంచి వందల ఫోన్లు వస్తున్నాయి కూడా, అందరూ మమ్మల్ని అడుగుతున్నారు.

ఈ సంఘటనను యావత్ ప్రపంచం అంతా చూసింది. ఇక్కడ ఏ పార్టీకి సంబంధించి అయినా, మనం తగిన చర్యలు తీసుకుంటామా, లేదా? పుల్లయ్య పార్టీయా, ఎల్లయ్య పార్టీనా, అనేది మాకు అక్కరలేదు. ఏ పార్టీని అయినా కంట్రోల్ చేయగలము, మన సమాజానికి శాంతి చేకూర్చగలం అనే మాటలు మనం చెప్పి తీరాలనుకున్నప్పుడు మనం ఖచ్చితంగా, ఆ శాసన సభ్యులను గానీ, శాసన మండలి సభ్యులను కానీ, ఎవరైతే చేశారో, ఆరుగురు కావచ్చు, పది మంది కావచ్చు, ఎంత మందిని అయినా సరే, let them go to hell. We don't mind about it. మాకు కావలసింది సమాజం. మాకు కావలసింది ప్రజలు, ప్రజాస్వామ్యం. ఈ ప్రజాస్వామ్య పౌరుడుగా నేను మీ ద్వారా గవర్నరుగారిని అడుగుతున్నాను. దౌర్జన్యం చేసిన సభ్యులను హౌస్‌లో ఉంచుతారా, జైళ్ళలో పెడతారా, ఏం చేస్తారని అడుగుతున్నాను. నేను తప్పు చేసినప్పుడు 20 సార్లు జైలుకు వెళ్లాను, శిక్షలు అనుభవించాను. కానీ ఈ రోజున ప్రజాస్వామ్యానికి శిక్ష వేయడానికి పూనుకున్నప్పుడు, జరిగిన విషయం వేరు, అల్లరి వేరు.

ఉ.10.40

పవిత్రమైన కార్యానికి, పవిత్రమైన గమ్యానికి ఒక పవిత్రమైన మార్గం వుంటుంది. ఆ మార్గంలో కష్టాలు వుంటాయి. ఆ మార్గంలో నడిచే తీరాలి. కాని ఇక్కడున్న పది మంది వల్ల, మనం ఏమైనా చేయగలం, ఆంధ్రదేశాన్ని మనం డిక్టేట్ చేయగలం, ఖబడ్దార్ అనే పరిస్థితి నిన్న ఇక్కడ వచ్చింది. నేను సవాలు చేసి ' ఖబడ్దార్ ' అంటున్నాను.

ఫలానా సమస్య వున్నది. దానిని మీరు ఢిల్లీలో శాంతియుతంగా పరిష్కరించుకోండి. మీరు ఏమి చేసుకున్నా అభ్యంతరం లేదు కాని సమాజాన్ని దూషించి, గవర్నరు గారిని దూషించి మళ్లీ సభలోకి వచ్చి వారు కూర్చున్న తరువాత, మీరు వారిపై యాక్షన్ తీసుకోకపోతే, I am not going to come to this House from tomorrow onwards. మీరు యాక్షన్ తీసుకుంటారా, గవర్నరు గారు యాక్షన్ తీసుకుంటారా లేక డెప్యూటీ స్పీకరు గారు యాక్షన్ తీసుకుంటారా ? ముందు ఆ విషయం తేల్చవలసిన అవసరం వుంది.

ఎందుకంటే వారు బయట సమాజాన్ని భయపెడుతున్నారు. మీకు తెలియదు. అనేకమంది విద్యార్థులు భయపడి వెళ్లిపోయారు. అనేక కుటుంబాలు భయపడి వెళ్లిపోయాయి. వీరి దౌర్జన్యం వల్ల అనేకమంది భయపడి వెళ్లిపోతున్నారు. ఈ సమాజాన్ని రక్షించుకునే ధైర్యం మన రాష్ట్ర ప్రభుత్వానికి లేదా ? కేంద్ర ప్రభుత్వానికి లేదా ? ఒక సమస్య వచ్చినపుడు, సమస్యను ఇష్టమొచ్చినట్లుగా పరిష్కరించండి. మీరు మూడు ముక్కలు చేయండి, ఆరు ముక్కలు చేయండి, మాకు అభ్యంతరం లేదు. కాని సమాజాన్ని భయపెట్టే పరిస్థితి వుండకూడదు. ఖబడ్దార్, మేము శాసన సభలోనే ఇట్లా చేశాము, గవర్నరు గారినే ఇట్లా చేశాము, వారి మైకు పీకేసాము, మీరెంత అనే పరిస్థితి వుంటే మమ్మల్ని ఏమి చెయ్యమంటారు ?

జయప్రకాష్ గారిని కొట్టడం, నన్ను కొట్టడం అనేది వేరే భాగం . మాకు చాతనైతే మేము చూసుకుంటాము, లేకపోతే వదిలివేస్తాము. కాని సభలో జరిగిన విషయం మాటేమిటి ? మీరు చెప్పిన మాటలకు మేము ఒప్పుకుంటున్నా మనస్కరించడం లేదు. మీ సైడ్ నుంచి మీరు యాక్షన్ తీసుకోవాలంటున్నాను. మీ సైడ్ నుంచి, స్పీకరు గారి సైడ్ నుంచి, గవర్నరు గారి సైడ్ నుంచి యాక్షన్ తీసుకోవాలంటున్నాను. మీ సైడ్ నుంచి యాక్షన్ లేకపోతే, మీరు కాపాడలేకపోతే, పోలీసు కమీషనర్ ఖాన్ గారు వచ్చి కాపాడతారా ? మీరు కాని, స్పీకరు గారు కాని కాపాడితే ప్రజాస్వామ్యం కాపాడబడుతుంది.

పెద్దల సభంటే పద్ధతిగా జరుగుతుందని మనం అనుకుంటే ఉపయోగం లేదు. బయట ఎవరూ అనుకోవడం లేదు అలా. పెద్దలని చైర్మన్ గారిని అనుకుంటున్నారు కాని మమ్మల్ని గురించి ఎవరూ అనుకోవడం లేదు. అందువల్ల మీరు ముగ్గురూ కూర్చుని డిసైడ్ చేయండి. బయట సమాజం భయపడుతోంది. గవర్నరు గారి ముఖం మీదకే కాగితాలు విసిరేసారంటే, మీరు ఇచ్చే రక్షణ ఏమిటి, మీరు చెప్పే మాట ఏమిటి ? రఘువీరా రెడ్డి గారూ, మీరు వట్టిగా కూర్చుంటే కాదు. You have to send a message across the world as to whether you can run the Government or not and whether you can initiate serious action against them or not. లేకపోతే ప్రజలను బెదిరించడానికి ఈ మార్గం ఎంచుకోమని మీరు చెబుతున్నారా అని అడుగుతున్నాను. మీరు మీ క్యాబినెట్‌లో డిసైడ్ చేయాలి. నేను ఎవరినో వెక్కిరింతగా మాట్లాడడం లేదు. మేము ప్రిపేర్ అయి వున్నాము, మేము కట్టుబడి వున్నాము. మేము మీతో వుంటాము. Like that you have to give us confidence.

జయప్రకాష్‌ను కొట్టడం, నన్ను కొట్టడం వేరే విషయం . గవర్నరు గారి మీద చేసిన దౌర్జన్యం మొత్తం భారత దేశం చూసింది. వారంతా అడుగుతున్నారు, మీ ప్రజాస్వామ్యం ఏమిటని అడుగుతున్నారు. నేను అడుగుతున్నాను, మీ బ్రతుకు ఏమిటి, మీ ప్రజాస్వామ్యం ఏమిటని అడుగుతున్నాను. పొరపాటున కూడా అన్యంగా ఒక చిన్న మాట మాట్లాడడానికి మేము సిద్ధంగా లేము. కాని మీ దౌర్జన్యాన్ని ఎదుర్కోడానికి సిద్ధంగా వున్నాము. హైదరాబాదులో కాని, మరెక్కడైనా కాని, ఏ ఏరియాలోనైనా మీ దౌర్జన్యాన్ని ఎదుర్కోడానికి మేము సిద్ధంగా వున్నాము. Let what may come in our way.

కాబట్టి, నాకు గవర్నరు గారి నుంచి స్టేట్‌మెంట్ కావాలి. మన సమాజానికి రకరకాలైన విషయాలు వస్తున్నాయి. గవర్నరు గారు సమాధానపడాలి. క్యాబినెట్ సమాధానపడాలి. అక్కడ పరిస్థితిని చక్క దిద్దడానికి మీ ప్రయత్నం మీరు చేసారు. మిమ్మల్ని కూడా హ్యుమిలియేట్ చేసారు. ఈ దశలో కూడా మేము మాట్లాడకుండా పడి వుండాలా ? ఆరుగురు, ఏడుగురు వ్యక్తులు, శాసనసభ్యులు అయినంత మాత్రాన ఏది చేసినా మనం పడి వుండాలా ? 40 మంది, 50 మంది వున్నప్పటికీ వారు చెప్పిన దానికీ, చేసే దానికీ మనం కట్టుబడి వుండవలసిన అవసరం లేదే. మరి ఇంత వయొలెన్స్‌ను వారి చేతలలో చూపించినపుడు it is the responsibility of the Government to prove that it is running the Government and take stern action against the people who had resorted illegal and unconstitutional acts.

సెంట్రల్ హాల్‌లో గవర్నరు గారి ప్రసంగం జరుగుతున్నపుడు, గొడవ జరిగిన తరువాత, ప్రెస్‌లో మాట్లాడాలని అనిపించింది. నేను ఒక్కడినే వెళ్లాను, అక్కడ చాలా మంది వున్నారు. చూస్తే, అక్కడ జయప్రకాష్ గారు మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడుతున్నపుడు నేను పక్కన వుంటే కెమెరాకు వస్తాను, అప్పుడు నేను కూడా జాయిన్ అయినట్లు వుంటుందని దూరం వెళ్లి నిలుచున్నాను.

ఇంతలో నాగం జనార్ధన రెడ్డి గారు, ఆయన మిత్రులు మరొక ఆరుగురు, ఏడుగురు వచ్చారు. నా వెనుక వుండి 'అన్నా' అన్నారు. వారు ఎక్కువ మంది వున్నపుడు, నేను ఒక్కడినే వున్నపుడు మర్యాదగా ముందు నాగం జనార్ధన రెడ్డి గారు మాట్లాడాలని నేను ప్రక్కకు తిరిగాను. జయప్రకాష్ ప్రక్కన నించున్నాను. మళ్లీ టి.ఆర్.ఎస్. వాళ్లు వస్తున్నారు, టైమ్ పడుతుందని నేను మెట్టు దిగాను.

కాని తెలుగుదేశం పార్టీకి చెందిన తెలంగాణా ఎంఎల్‌ఏ, నాకు ఆయన పేరు తెలియదు కాని, ముందర జయప్రకాష్‌ను కొట్టారు. 10 గజాల దూరం వినిపించేటట్లు చెళ్లు మని కొట్టారు. నేను ప్రక్కకు తిరిగి ఎవడ్రా నువ్వు అని జయప్రకాష్‌ను ప్రక్కకు లాక్కున్నాను. ఈ లోపల టిఆర్ఎస్ వాళ్లు వచ్చి బూతులు మాట్లాడారు. తల్లుల గురించి మాట్లాడారు, తండ్రుల గురించి మాట్లాడారు. తెలుగు భాషలో బూతులు తిట్టారు. తల్లుల గురించి మాట్లాడితే, ఆ

తల్లికి జేజేలు చెబుతున్నాను. ' నిన్ను చంపాలనుకుంటున్నానురా నా కొడకా ' ఇక్కడ నువ్వు అటువంటి మాటలు మాట్లాడతావా ' అని అన్నారు. ఇప్పుడు ఇక్కడ పేర్లు చెప్పాలి. ఆయన హరీష్ రావు.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. CHAIRMAN: I have already directed the Secretary, Legislature Secretariat to get it enquired into the yesterday's incidents.

( తిరిగి అంతరాయం )

శ్రీ పాలడుగు వెంకట్రావు : నేను అక్కడ వున్నాను. హరీశ్‌రావు వున్నాడు, అక్కడ కెసిఆర్ కొడుకు ... ఆయన పేరు కెటిఆర్ అనుకుంటాను.

( తిరిగి అంతరాయం )

MR. CHAIRMAN: I will get the report.

శ్రీ పాలడుగు వెంకట్రావు : మీ సభ్యులకు జరిగిన అవమానం గురించి చెబుతున్నాను. ముందర జయప్రకాష్‌ను పేరు పెట్టి తిట్టారు. తరువాత ఆయనను కొడుతున్నారు, నన్ను కొడుతున్నారు. దెబ్బ ఇద్దరికీ తగులుతోంది. కొట్టిన ప్రతిసారీ నేను అతనిని నా వైపుకు లాక్కుంటున్నాను. బూతులు తిట్టారు. భారతదేశంలో తెలుగు రాష్ట్రంలో మరొక ప్రాంతం పేరు చెప్పి, అక్కడ నుంచి వచ్చి ఇక్కడ వుంటావా అని బూతులు తిడుతూ వుంటే, నేను జయప్రకాష్‌ను నా ప్రక్కకు లాక్కుంటున్నాను. కెటిఆర్, హరీశ్‌రావు బూతులు తిడుతున్నారు. నా వెనుక ఆయన నిలబడి వున్నారు. నిన్ను వదలనని ఆయనను కొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. చుట్టూ వలయాకారంలో నిలబడి కొడుతున్నారు. పాపం పోలీసులు ఏమీ చేయలేదు, వాళ్లు ఊరికే తోస్తున్నారు.

అట్లాగే 15 నిమిషాలు నిలబడి, ఒక పోలీసాయన చెయ్యి అందిస్తే ఇద్దరమూ కలిసి బయటకు వచ్చాము. అయితే మొదట దెబ్బ కొట్టిన వాళ్లు తెలుగుదేశం మిత్రులు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ ఎ. నరసారెడ్డి : అది రాంగ్ అండీ.

శ్రీ పాలడుగు వెంకట్రావు : సారీ, I am the witness to the yesterday's incidents. I have even undergone surgery. పేర్లు కూడా నేను చెప్పగలను.

( తిరిగి అంతరాయం )

నేను చెప్పింది వాస్తవం . మీరందరూ వున్నారని నేను కావాలని చెప్పడం లేదు.

( తిరిగి అంతరాయం )

తెలుగుదేశం సభ్యుల్లో లావుగా నల్లగా వున్నాడు, ఆయన కొట్టాడు.

( తీవ్ర అంతరాయం )

మిస్టర్ చైర్మన్ : నేను అందుకే చెప్పాను. ఆ డిటెయిల్స్ అన్నీ రిపోర్ట్‌లో వస్తాయి. We are at it and we have already initiated action against them.

శ్రీ టిజివి కృష్ణారెడ్డి( గుంటూరు ) : వారిపై క్రిమినల్ యాక్షన్ తీసుకోవాలి.

( తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ పాలడుగు వెంకట్రావు : సర్, మీకొక దండం . నేను ఎవరినీ ఏమీ అనడం లేదు.

ఉ. 10.50

నేను మిమ్మల్ని కోరేదేమిటంటే జరిగిన సంఘటన గురించి బయట సమాజం ఏమనుకుంటున్నారో తెలుసుకోండి. దీని గురించి ఢిల్లీలో కూడా చర్చలు జరుగుతున్నాయి. ఢిల్లీ పెద్దలు ఏ నిర్ణయం తీసుకున్నా దానికి మేం కట్టుబడి ఉంటాం . మీరు బయటి ప్రజలను భయపెట్టి వాళ్లను దోచుకోవడానికి ప్రయత్నం చేస్తే మాత్రం ప్రజలు సహించరు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, పెద్దలు వెంకట్రావుగారు నిన్న శాసనసభా ప్రాంగణంలో జరిగిన సంఘటనలో టి.డి.పి ఎమ్మెల్యేనే మొట్టమొదట కొట్టారని చెబుతున్నారు. కానీ మేం టి.విలలో చూసిన దాని ప్రకారం అయితే మా పార్టీ ఎమ్మెల్యే కొట్టినట్లుగా మా దృష్టికి రాలేదు. అయితే సంఘటనకు పాల్పడిన వారు ఏ పార్టీకి చెందినవారైనప్పటికీ వారిని తప్పనిసరిగా పనిష్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. నర్సారెడ్డి: అధ్యక్షా, ఒక్క నిమిషం మాట్లాడటానికి అవకాశమివ్వండి.

MR.CHAIRMAN: Narsa Reddy Garu, Please sit down.

(సభ్యులు నర్సారెడ్డి నుంచి అంతరాయం)

శ్రీ ఎ. నర్సారెడ్డి ( నిజామాబాద్ ): అధ్యక్షా, నిన్న సంఘటన జరిగినప్పుడు నేను కూడా అక్కడ విట్‌నెస్‌గా ఉన్నాను. వెంకట్రావుగారు చెప్పినట్లుగా జనార్ధన్‌రెడ్డిగారు ముందుగా డయాస్ మీదకు వెళ్లారు. అంతే గానీ తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు కొట్టాడనడాన్ని మేం పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం.

(సభ్యులు పాలడుగు వెంకట్రావు గారి నుంచి అంతరాయం)

MR.CHAIRMAN: Venkat Rao Garu, Please sit down.

శ్రీ ఎన్. లక్ష్మణ్‌రావు : అధ్యక్షా, మా పార్టీ ఎమ్మెల్యేల గురించి అనేక విషయాలు మాట్లాడారు కనుక వివరణ ఇవ్వడానికి మాకు కూడా అవకాశమివ్వండి. మీరు ప్రవేశపెట్టిన తీర్మానం మీద మాట్లాడటానికి మాకు అవకాశమివ్వండి.

మిస్టర్ ఛైర్మన్: అవకాశమిస్తాను కానీ ముందు మీరు కూర్చోండి. నిన్న జరిగిన సంఘటన గురించి వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రొఫెసర్లు, ప్రెస్‌వాళ్లు నాకు ఫోన్ చేసి వారి కన్‌సర్న్ ఎక్స్‌ప్రెస్ చేశారు. ఢిల్లీ నుంచి ఇంకా వివిధ ఏరియాల నుంచి కూడా నాకు ఫోన్ చేసి మాట్లాడారు. జరిగిన సంఘటన చాలా హీనమైనటువంటిది. రాజ్యాంగం మీద మనం ప్రమాణం చేసి వెంటనే వాటిని చింపేస్తున్నాం.

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, సిటీలో ఎమ్మెల్యేలను కొడుతుంటేనే దిక్కు లేదు......

మిస్టర్ ఛైర్మన్ : చంగల్‌రాయుడు గారు, మీరు కూర్చోండి. అసలు నా ఉద్దేశ్యం ఏమిటంటే ఇది పెద్దల సభ కనుక నిన్న జరిగిన సంఘటనను కూలంకషంగా చర్చించడానికి ఎవరికీ ఏ రకమైన బేదాభిప్రాయం లేదు కనుక కనీసం ఈ సభలోనైనా ఇక ముందు ఇటువంటివి పునరావృతం కాకుండా ఉండే విధంగా ఖండించాలన్నదే నా తాపత్రయం.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా, నిన్న అంత గొడవ జరిగినా కూడా వారిని ఇవ్వాళ సభలోకి అనుమతించారు. కొంత మంది ఎమ్మెల్యేలు సభలో అల్లరి చేయడం, మైకులు విరగ్గొట్టడం, కాగితాలు చింపేయడం వంటివి చేస్తున్నా కూడా వారి మీద యాక్షన్ తీసుకోకుండా తిరిగి వారిని సభలోకి అనుమతిస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : వెంకట్రావు గారూ, సభలో జరిగిన దానికి....................

SRI RUDRA RAJU PADMA RAJU: Mr. Chairman, Sir, situation like yesterday's had never happened in the annuals of Andhra Pradesh Legislative Assembly and every one of us with one voice should condemn it. I also request the Hon'ble Chairman to kindly allow us to discuss over the yesterday's incidents which took place both within and outside the House. Let every Member of this august House participate in the debate and express their concern. By virtue of a threadbare discussion, let this august House send a strong message across the state that stern action would be initiated against the people who had resorted to illegal and unconstitutional actions. It is the primary responsibility of every one of us to honour the spirit of our Indian Constitution and the highest constitutional posts such as the Hon'ble Governor, Hon'ble Presiding Officers and so on and so forth. As it is a vitally important and significant issue and we are all even prepared to sacrifice the Question Hour slated for the day, we need to discuss over the sad incident. I request the Chair kindly to initiate the discussion.

శ్రీమతి గంగా భవాని : అధ్యక్షా, నా అభిప్రాయాన్ని కూడా చెప్పాలి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు కూర్చోండి.

SRI RUDRARAJU PADMARAJU: (తూర్పు గోదావరి ) Sir, it is very bad. I am expressing my serious concern. రాజ్యాంగ చరిత్రలోనే నిన్న జరిగిన సంఘటన దౌర్భాగ్యమైనది. ఆ విధంగా జరిగిన తర్వాత కూడా మనం చర్చించుకోకపోతే ఇక ప్రజాస్వామ్యానికి ఏ విధమైన రక్షణ కూడా లేదని చెబుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః రుద్రరాజు గారూ, నిన్ననే దాని గురించి తీవ్రమైన చర్చ జరిగింది. నాకు ఎంత బాధ ఉంటే నేను ఆ మాట చెబుతాను? మనది పెద్దల సభ కనుక మనం కనీసం మన విలువలను కాపాడే విధంగా చూసుకోవాలన్నదే నా తాపత్రయం. Already condemn చేశాం కానీ ఎవరినో తప్పు పట్టాలని కాదు.

శ్రీ ఎన్. లక్ష్మణ్‌రావుః అధ్యక్షా, మా పార్టీ ఎమ్మెల్యేలను కామెంట్ చేయడం జరిగింది కాబట్టి నాకు వివరణ చెప్పేందుకు అవకాశమివ్వండి.

మిస్టర్ ఛైర్మన్ః ఇందులో ఎవరు ఫెయిల్యూర్ అని కాదు. ఫెయిల్యూర్ రిపీట్ కాకుండా చూద్దాం . జరిగిన సంఘటన గురించి నిన్ననే అన్ని విషయాలను మాట్లాడాము. జరిగిన సంఘటన గురించి వివిధ రాష్ట్రాల స్పీకర్లు కూడా నాతో మాట్లాడటం జరిగింది.

శ్రీ కె. జనార్ధన్‌రెడ్డి ( నామినేటెడ్ ) ః అధ్యక్షా, మీరు పెద్దలు, మీకే ఇటువంటి సంఘటనలు జరుగుతుంటే ఎలా?

(అంతరాయం )

ఉ. 11.00

(అధికార పార్టీ సభ్యులు సర్వశ్రీ రుద్రరాజు పద్మరాజు, కనుకుల జనార్ధన్ రెడ్డి, టి.జి.వి.కృష్ణారెడ్డి, తిరుమల శ్రీనివాసులు, కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, బి. చెంగల్‌రాయుడు, షేక్ హుస్సేన్, ఆర్.గోపినాథ్ మరియు శ్రీమతి సిహెచ్. గంగాభవాని, మజ్జి శారద తదితరులచే సభకు అంతరాయం).

మిస్టర్ ఛైర్మన్: దయచేసి కూర్చోండి. ప్లీజ్ కూర్చోండి సార్.

(అంతరాయం)

శ్రీ నారదాసు లక్ష్మణ రావు: సార్, దయచేసి మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏమిటంటే, the mood of the House కూడా ఏమిటంటే, నిన్న జరిగిన సంఘటనకు అందరు కూడా హర్ట్ అయ్యారు సార్. మొదటగా మీరు ఏవిధంగా హర్ట్ అయ్యారో, ఆ విధంగానే అందరు సభ్యులు కూడా సమానంగా హర్ట్ అయ్యారు. నా అప్పీలేమిటంటే, ఆ విషయంలో మీరే నిర్ణయం తీసుకొండి. ఆ విషయం గురించి ఎవరైనా సభ్యులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలనుకుంటే, దాన్ని ఖండించాలనుకుంటే అందరికి కూడా రెండు రెండు నిమిషాల సమయాన్ని మాట్లాడేందుకు కేటాయించండి. తదుపరి ఫైనల్ డెసిషన్ మీరే తీసుకొండి. మీ నిర్ణయం ప్రకారమే హౌజ్ నడుస్తుంది.

మిస్టర్ ఛైర్మన్: మీరు రెండు, రెండు నిమిషాల టైమ్ సభ్యులకు ఇవ్వమని అంటున్నారు. సీతారాములు గారు మీరు మాట్లాడండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, నిన్న ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ గారు ప్రసంగం చేస్తున్నటువంటి సందర్భంలో జరిగిన సంఘటనలు దురదృష్టకరమైనవిగా నేను భావిస్తూ, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నానని తమరి ద్వారా

తెలియజేస్తున్నాను. అదే విధంగా సభ వెలుపల మీడియా పాయింట్ వద్ద డా. ఎన్.జయప్రకాష్ నారాయణ్ గారి మీద మరియు శ్రీ పాలడుగు వెంకట్రావు గారి మీద కూడా దౌర్జన్యకరమైనటువంటి సంఘటనలు జరిగినాయి. అదే విధంగా పెద్దలు, గౌరవ శాసన మండలి ఉపాధ్యక్షులైన శ్రీ మహ్మద్ జాని గారి పైన కూడా పరుషపదజాలంతో కూడిన దౌర్జన్యకరమైన పద్ధతులననుసరించడం చాలా తప్పు. నేను తీవ్రంగా వాటిని ఖండిస్తున్నాను.

అధ్యక్షా, ఉద్యమాలు, నిరస నలు ప్రజాస్వామ్యయుతంగా చేసుకునే అవకాశం, హక్కు అందరికి ఉన్నది. కానీ ఆ విధంగా కాకుండా, తప్పుడు పద్ధతుల్లో, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించడమనేది తీవ్రమైనటువంటిదని మాత్రం నేను విచారం వ్యక్తం చేస్తూ, దానిపై తీవ్రంగా ఖండనను తెలియజేస్తున్నాను. అదే విధంగా అసలు నిన్న జరిగిన సంఘటనకు, ఇంతకుముందు పెద్దలు శ్రీ దాడి వీరభద్రరావు గారు అన్నట్టుగా అందులో ప్రభుత్వం యొక్క వైఫల్యం కూడా ఉన్నది. ఎందుకంటే గత రెండు రోజుల నుంచి పత్రికల్లో కథనాలొస్తున్నాయి. ఎవరు ఎట్లా చేస్తారు, ఏమి చేస్తారనేటటువంటి చాలా వివరమైనటువంటి కథనాలు వివిధ పత్రికల్లో వెలువడ్డాయి. అట్లాంటి సందర్భాల్లో ప్రభుత్వం కనుక తగిన చర్యలు సకాలంలో తీసుకుని ఉంటే, ఈ సమస్య ఉత్పన్నమయ్యేది కాదు. అంతే కాదు ప్రతి విషయంలో కూడా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం చేయడం వల్ల, తగిన సమయంలో తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇట్లాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని నా భావన.

మిస్టర్ ఛైర్మన్: సీతారాములు గారూ, ఒక విషయం ఏమిటంటే, మీరు ప్రభుత్వ వైఫల్యం గురించి మాట్లాడుతున్నారు, అదేమిటనే విషయం గురించి మేము మాట్లాడతాం కదా! దానికి ఇంపార్టెన్స్ మీరు ఇవ్వొదు. నేను చెప్పే దాన్ని మీరు వినండి. తొందరెందుకు పడతారు మీరు. హౌస్‌లో మీరు చెప్పాల్సిందంతా, తీవ్రమైన విషయమని, ఖండిస్తున్నామని, దోషులపై చర్యలు తీసుకోవాలనే మాటాలే చెప్పాలి.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అంటే మా అభిప్రాయాలను వెల్లడిస్తున్నాను సార్. అందులో ప్రభుత్వం వైపు నుంచి వైఫల్యం కూడా ఉన్నది. చాలా స్పష్టంగా ఉంది. దానిపై విచారణ చేయండి.

(అధికార పార్టీ సభ్యులచేత సభకు తిరిగి అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు: పత్రికల్లో ఇన్ని కథనాలొస్తుంటే, ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది సార్. ముందు జాగ్రత్త చర్యలే లేవు.

(అధికార పార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: నేను రెవెన్యూ మినిస్టర్ గారికి కూడా చెప్పాను. ఏమిటంటే...........

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు: జరిగినటువంటి సంఘటనల్లో మా అభిప్రాయాల్ని చెప్పనీయండి. ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టిందని మీరనుకుంటే మేము చేయగల్గిందేమి లేదు.

మిస్టర్ ఛైర్మన్: సీతారాములు గారూ, నేను చెప్పేదేమిటంటే, అసలు మీరు అర్థమే చేసుకోరండి. మీరు చెప్పినదే చెబుతున్నారు. ఎంతసేపైనా సభ సాంప్రదాయం, గౌరవం, మర్యాదకు సంబంధించిన మాటలను మాట్లాడమంటే, మీరు అర్థం చేసుకోవడమే లేదు. ఎవరేమి చేసినా, మన దగ్గర కేవలం రెండే రెండు విషయాలు ఉండాలి, ఏమిటంటే, ఖండిస్తున్నాను, చర్యలు తీసుకోండి అని మాత్రమే చెప్పాల్సి ఉంది. మీరు అసలు విషయం వదలి వేరే విషయాల గురించి మాట్లాడుతున్నారు. ఆ విషయాలను కావాలంటే తరువాత మాట్లాడుకోవచ్చు.

శ్రీ నారదాసు లక్ష్మణ రావు: అధ్యక్షా, నిన్న ........

(గౌరవ సభ్యులు శ్రీ టి.జి.వి.కృష్ణా రెడ్డి మైక్ లేకుండా అధ్యక్షా, ముందుగా వారిని ప్లకార్డ్ ను తీసేయమని చెప్పండి అని అన్నారు )

(అంతలో శ్రీ నారదాసు లక్ష్మణ రావు "ప్రజాస్వామ్యం వర్థిల్లాలి, తెలంగాణ రాష్ట్రం ప్రకటించాలి" అని వ్రాసి వున్న ప్లకార్డ్‌ను బయటకు తీసి ఛైర్మన్‌కు చూపించారు).

మిస్టర్ ఛైర్మన్: కృష్ణా రెడ్డి గారూ, మీరు కూర్చోండి. మీరు కూడా అలా మాట్లాడితే ఎట్లాగండీ. ఆయన మరచి పోయిన దాన్ని మీరే మరల గుర్తు చేసి బయటకు తీయించారు. ఏమి మాట్లాడుతున్నారు మీరు?

(సభలో నవ్వులు)

(అంతరాయం)

శ్రీ నారదాసు లక్ష్మణ రావు (కరీంనగర్) : ప్రజాస్వామ్యం ఉందా, లేదా అనే దాని గురించి ఇప్పుడు మాట్లాడుతాను. నన్ను మాట్లాడనీయండి.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి: రాజ్యాంగబద్ధంగా ఉన్నటువంటి గవర్నర్ గారిని కించపరిచే విధంగా మాట్లాడేవీరు ప్రజాస్వామ్యం గురించి ఏమి మాట్లాడతారు సార్.

(అంతరాయం)

శ్రీ నారదాసు లక్ష్మణ రావు: పరిస్థితి ఇదే విధంగా ఉంటే ఇంకా అనేక పోరాటాలు, ఉద్యమాలు జరుగుతాయి. త్వరలో రాష్ట్రం విడిపోక పోతే ఇంకా ఎన్నో జరుగుతాయి, ఇంకా ఎక్కువ జరుగుతాయి, ఏమి మాట్లాడుతున్నారు మీరు?

(ఇంకా ఏమి చేస్తారంటూ, అధికార పార్టీ సభ్యులైన సర్వశ్రీ బి.చెంగల్‌రాయుడు, రుద్రరాజు పద్మరాజు, గిడుగు రుద్రరాజు, ఐలాపురం వెంకయ్య తదితరులు పోడియం వద్దకు వచ్చారు. అదే సమయంలో మీరేమి చేస్తారంటూ, తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన గౌరవ సభ్యులు, శ్రీ నారదాసు లక్ష్మణ రావు కూడా పోడియం వద్దకు వచ్చారు)

(సభకు అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: లక్ష్మణరావు గారూ, మీలాంటి వారు మాట్లాడాల్సింది కాదు. అట్లాంటి మాటలు మాట్లాడ కూడదు. నేను చెప్పేది రెండే విషయాలు. ఏమిటంటే, సభ్యులు విషయాన్ని తీవ్రంగా ఖండించడం, చర్యలు తీసుకోవడమనే వాటిపైనే మాట్లాడాలి. అలా మాట్లాడినట్లయితే సభ్యులకు, సభకు గౌరవం పెరుగుతుంది.

శ్రీ ఎన్. రాజలింగం (వరంగల్) : ఆ సభ్యుడికి మీరు అవకాశం ఇచ్చారు. పర్మిషన్ ఇచ్చారు కాబట్టి వారిని మాట్లాడనీయండి సార్.

మిస్టర్ ఛైర్మన్ : రాజలింగం గారూ మీరు మాట్లాడాల్సిన అవసరం లేదు. మీరు కూర్చోండి. మీరు చెప్పాల్సింది ఏమిటంటే, ఈ యొక్క సంఘటనను నేను ఖండిస్తున్నాను అని, హౌస్ యొక్క మర్యాదను కాపాడుతున్నాం, జరిగిన సంఘటనకు బాధ్యులైన వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోండి అని మాత్రమే చెప్పండి.

శ్రీ నారదాసు లక్ష్మణ రావు: అధ్యక్షా, ఇది పెద్దల సభ. పెద్దల సభ అంటే, మేధావులతో కూడుకున్నటువంటి ఒక సమూహం. మేధావులు అన్నప్పుడు, ఒక సంఘటన జరిగితే, ఆ సంఘటనకు సంబంధించిన మూలాలను గురించి పరిశోధించాలి. మూలాల గురించి మొదటగా అధ్యయనం చేయాలి. దాని తరువాత సంఘటనల గురించి మాట్లాడాలి. సంఘటనను సంఘటనగానే మాట్లాడితే ఆ సమస్యకు పరిష్కారం దొరకదు.

11.10am

లేకుంటే ఆ సమస్యకు పరిష్కారం దొరకదు. దానికి సమాధానం రాదు.

( అంతరాయం )

గవర్నర్‌గారి ప్రసంగంలో తెలంగాణా అంశం లేనప్పుడు, విద్యార్థుల ప్రస్తావన లేనప్పుడు......

( అంతరాయం )

నిరసన రకరకాలుగా ఉంటాయి. మమ్ములను మాట్లాడనివ్వండి.

MR.CHAIRMAN: It has not gone on record.

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన మీద తమరు తెలియచేసిన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాము. మేము అక్కడే ప్రత్యక్షంగా వీక్షిస్తున్నాము. గవర్నర్‌గారి ఎదుట కూర్చుని ఉన్నాము. అంతా చూసాము. జరిగిన సంఘటన ఎంత తీవ్రంగా ఉందంటే, వారి ఎదుటగా నేనూ, బసవపున్నయగారు, చిరంజీవిగారు కూర్చున్నాము. వీడియోలో అంతా వచ్చింది కానీ, మా ఎదుట ఉన్న బల్ల మా మీదకు పడకుండా ఉండేందుకు గట్టిగా పట్టుకున్నాము. లేనట్లయితే అక్కడ ఉన్న ఐదారుగురం అక్కడే పడిపోయేవారము. అంత తీవ్రంగా సంఘటనలు జరిగితే విచారాన్ని వ్యక్తపరచకుండా ఇలా చేస్తే ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడగలుగుతాము? ఖచ్చితంగా వారు ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా రక్షిస్తారు? వెంకటరావుగారి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి అన్ని చర్యలు తీసుకోవాలని తమద్వారా కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు)ః అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటనను పూర్తిగా అందరం వ్యతిరేకించవలసినదే. చాలా దురదృష్టకరమైన సంఘటన అని ఇక్కడికి రాకముందు మీడియా ముందు చెప్పడం జరిగింది. గవర్నర్‌గారు సభలో చేసే ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వ అధినేతగా చేసే ప్రసంగంతప్ప వ్యక్తిగత ఉపన్యాసం కాదు. ఇటీజ్ ఎ ....

MR.CHAIRMAN: It is a solemn and sacred occasion.

డా. కె. నాగేశ్వర్ః నేను అదే అంటున్నాను.రాజ్యాంగబద్ధంగా గవర్నర్‌గారు నిర్వర్తిసున్నారు తప్ప వ్యక్తిగత అంశం కాదు. రాష్ట్ర ప్రభుత్వ విధాన ప్రకటన ఆయన ప్రసంగం. రాష్ట్ర ప్రభుత్వం పట్ల, రాజ్యాంగ వ్యవస్థపట్ల, చట్ట సభల పట్ల ప్రజలలో ఇప్పటికే గౌరవం తగ్గుతోంది. ఇటువంటి సందర్భంలో మన చర్యల వల్ల ఆ సభ గౌరవం పెరగాలి, ఆ సభ పట్ల విశ్వాసం పెరగాలి. ప్రజాస్వామిక ఆకాంక్షలకు ప్రజాప్రతినిధులుగా ఉండే ఎవరయినా, ఏ ఉద్యమమయినా వారి ఆకాంక్షలను సరైన పద్ధతిలో తెలియచేయాలనే అభిప్రాయంతో ఉండాలి. తమరు వ్యక్తం చేసిన అభిప్రాయాలతో మేము ఏకీభవిస్తున్నాము. సహచర సభ్యుల మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. భావ ప్రకటన స్వేచ్ఛ అనేది అందరికి రాజ్యాంగబద్ధంగా ఉంది. అదే విధంగా నిరసన తెలిపే హక్కు కూడా అందరికి ఉంది. ఎవరికి ఎవరూ ఇచ్చుకున్నది కాదు. నిరసనలు వ్యక్తపరచే పద్ధతులు ఉన్నాయి. దానికి మోతాదు ఉంది. భావ ప్రకటన స్వేచ్ఛకు హక్కు ఉంది. అది మరొకరి దయాదాక్షిణ్యాల మీద ఉండదు. నా విజ్ఞప్తి మేరకు మనం నిన్నటి సంఘటనల మీద చర్చ జరిగే క్రమంలో నేడు ఎలా ప్రవర్తించాలో మరొకసారి ఆలోచించాలి. నిన్న జరిగిన దాని మీద ఆందోళనను, చాలా ఆందోళనకరంగా వ్యక్తపరుస్తూ ఉంటే దానిని సమాజం గమనిస్తోందనే ఆవేదనతో చెబుతున్నాను. గంట నుండి సభలో జరిగిన చర్చ తీరును చూస్తున్నాను. నిన్న జరిగిన సంఘటనను ఖండించే విధంగా ప్రస్తుతం చర్చ జరగడం లేదు. ఇకమీదయినా, సభలో సంయమనం పాటించాలని కోరుతున్నాను. సమాజంలో ఉండే భావోద్వేగాలను, సంయమనాన్ని రెచ్చగొట్టకుండా అందరూ అంగీకరించే విధంగా సభ బాగా జరగాలి. సభ హుందాతనాన్ని కాపాడాలని తమ ద్వారా కోరుతున్నాను. ఆ అంశం వరకే పరిమితమవ్వాలి. ఇకముందు ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. నిన్నటి సంఘటన మీద పూర్తిగా విచారాన్ని వ్యక్తపరచాలి.

MR.CHAIRMAN: All the questions are deemed to have been answered.

<u>రాష్ట్రంనుండి నౌకాయాత్రలు</u>

L.C.Q.No. 1 (5108)

Sri K.R.Amos,

Will the Minister for Tourism & Culture be pleased to state:

a) Whether it is a fact that A.P. tourism has planned to start Sea Cruise trips from Andhra Pradesh to Andaman & Nicobar Islands and Srilanka;

b) If so, the details thereof; and

c) The details of proposals submitted to the centre for funding of various tourism Projects in our State ?

HON'BLE MINISTER FOR YOUTH ADVANCEMENT, TOURISM & CULTURE: (SRI VATTI VASANT KUMAR)

a) Yes, Sir, Andhra Pradesh Tourism has plans to start Sea Cruise trips from Visakhapatnam to Andaman & Nicobar Islands. As of now there are no proposals for Sea Cruise trips from Andhra Pradesh to Sri Lanka.

b) Department of Tourism has engaged a consultant to prepare the detailed project report for Luxury Sea Cruise from Visakhapatnam toAndaman & Nicobar Islands. Discussions have been initiated with authorities of Visakhapatnam Port trust regarding development of Luxury Cruise terminal. The Department is also waiting for finalization of Luxury Cruise Policy of Government of India in order to invite private agencies to operate the cruise.

c) As on date, Department of Tourism have submitted the following proposals to Ministry of Tourism, Government of India for funding support under the Central Financial Assistance (CFA) scheme:

i) Adilabad Circuit Project
ii) Guntur Circuit Project
iii) Mahaboob Nagar Circuit Project
iv) Destination development at Bhongir Forest in Nalgonda district
v) Destination development at Ramappa Temple at Warangal district
vi) Destination development at Pandavula Guhalu and Ghanpur group of temples in Warangal district.
vii) Destination development at Warangal Fort.
viii) Sound and Light show at Puttaparthy.
ix) Rural Tourism Project at Cheriyal, Warangal district.
x) Rural Tourism Project at Pemberthy, Warangal district.

ఐ టి సెజ్‌లకు, పరిశ్రమలకు  భూముల కేటాయింపు

L.C.Q.No 2 (.5148)

Sri Dadi Veerabhadra Rao,
Sri Potla nageswar Rao,
Sri Pogaku Yadagiri,

Will the Minister for Information Technology and Communication be pleased to state:

a) Whether it is fact that large extent of land has been allotted for the establishment of It SEZs and IT industries by the Governemnt, APIIC, HUDA, VUDA, etc., in the State;

b) Whether it is also a fact that all the lands are not utilized and industries have not been established as per the terms;

c) If so, the particulars of companies, lands allotted, employment provided, lands unutilized and IT SEZs de-noted, and

d) The action to cancel the allotment of unutilized lands ?

HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY & COMMUNICATIONS: (SRI PONNALA LAKSHMAIAH)

a) An extent of 2487 acres of land has been allotted for establishment of IT SEZs and IT companies by the Government since 1996.

b) The lands allotted to IT companies and SEZs are being put to use as per the terms and conditions. In a few cases where the land was not utilized, the land allotments made to such IT companies have been cancelled.

c) Details of land allotments made, land allotments cancelled and notices issued, is placed on the Table of the House. No. IT SEZs are de-notified.

d) In case of 2 no. of companies allotment has been cancelled and 7 companies have been given notices as they have not utilized the land.

గుంటూరు జనరల్ ఆసుపత్రిలో క్యాత్‌లాబ్ ఏర్పాటు

L.C.Q.No. 3 (5141)

Dr. Rayapati Srinivas
Sri K.S.Laskhmana Rao

Will the Minister for Medical & Health be pleased to state:

a) Whether it is a fact that cath lab used in treatment of heart diseases is not available in Guntur General Hospital;

b) Whether funds have been allocated for providing cath lab; and

c) If so, the time by which cath lab will be provided ?

HON'BLE MINISTER FOR MEDICAL & HEALTH: (SRI D.L. RAVINDRA REDDY)

a) No Sir,

b) Yes Sir,

c) The cath Lab will be operational soon.

పాఠశాల విద్యాశాఖను రెండుగా విభజించుట

L.C.Q.No 4 (5299)

Sri Cukka Ramaiah
Sri Dachuri Rami Reddy
Sri V. Balasubramanyam,

Will the Minister for Primary Education be pleased to state:

a) Whether there is any proposal to bifurcate the School Education Department.

b) Whether the government is aware that the educationalists, the peoples representative and teachers expressed their disagreement on the said proposal in the past; and

c) the benefits expecting which the bifurcation is being done ?

HON'BLE MINISTER FOR PRIMARY EDUCATION:
(SRI S. SHAILAJANATH)

a) Yes Sir, The proposal is under Examination.

b) No Sir,

c) For smooth functioning of administration.

## పరిశోధనా ప్రాజెక్టుల కోసం నిమ్స్‌కు నిధులు

L.C.Q.No. 5 (5100)

Sri Kanukula Janardhan Reddy,

Will the Minister for Health, Medical & Family Welfare be pleased to state:

a) Whether it is a fact that several private Pharmaceutical companies are providing funds to NIMS for Research Projects;

b) If so, the details thereof;

c) the Head of Accounts under which these funds are credited;

d) whether it is also a fact that the authorities of NIMS have conducted private auditing and found crores of rupees misappropriated ; and

e) if so, the action taken in this regard ?

HON'BLE MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE :
(SRI D.L. RAVINDRA REDDY)

a) Yes Sir,

b) Available list is enclosed as annexure. Complete list is being gathered and will be made available in a few days.

c) Head of Account No.107910011026275 Andhra Bank, NIMS Branch.

d) Five Registered Chartered Accounts Firms have audited the accounts and made certain observations. No misappropriation has been identified.

e) Observations of auditors have been communicated to the Principal Investigators. Their replies are being scrutinized.

## సక్సెస్ పాఠశాలల వ్యవస్థ

L.C.Q.No.5328 Sri Pochim Reddy, Subba Reddy,

Will the Minister for Secondary Education be pleased to state:

a) Whether it is a fact that some schools have been brought under SUCCESS School System, in the State;

b) If so, whether there is any proposal to bring the remaining Schools under SUCCESS School System;

c) Whether it is also a fact that School Assistants, Language Pandits and Physical Director Posts are yet to be sanctioned in NON-SUCCESS Schools; and

d) If so, the time by which they will be sanctioned and filled up ?

HON'BLE MINISTER FOR SECONDARY EDUCAITON: (SRI K. PARTHA SARATHI)

a) Yes, Sir.
b) No, Sir.
c) No, Sir.
d) Does not arise.

<u>ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు</u>

L.C.Q.No.5067

Sri Jupudi Prabhakara Rao
,

Will the Minister for Primary Education & SSA be pleased to state:

a) Whether it is a fact that the percentage of enrolment in Governemnt schools which stood at 66.93% in the academic year 2004-05 fell down to 56.82% in the academic year 2009-10 and

b) If so, the reasons thereof ?

HON'BLE MINISTER FOR PRIMARY EDUCATION & SSA:
(SRI S. SHAILAJANATH)

a) Yes Sir.

b) The reasons for decrease in enrolment in Government schools during the academic year 2009-10 are:

i) Population growth rate is decreasing year by year and is affecting the enrolment in schools.

ii) Most of the parents are sending their wards to private schools to pursue their education in English medium.

iii) Private School Managements are admitting children in nursery classes itself after completing of 3 years and continuing them in schools. Such provision is not available in Government schools as government schools admit children in 1st class only after completion of 5 years and it is affecting the enrolment in the Government schools.

iv) Prevailing of Multi Grade Teaching in Government schools.

v) Most of the parents are feeling it prestigious in sending their children to private schools and people feel that teaching in government schools by staff is not up to the mark.

However, the State Government has taken steps for introducing English Medium Schools (Success Schools) from the academic year 2008-09 onwards for improving the Enrollment rate.

<u>పర్యాటక భవనమును అద్దెకిచ్చుట</u>

L.C.Q.No. 8 (5253)

Sri Puvvada Nageswara Rao,
Sri Jalli Wilson,
M.L.Cs,

Will the Minister for Tourism & Culture be pleased to state:

a) Whether it is a fact that Tourism Department has earlier leased out the Paryataka Bhavan located at Begumpet in the Hyderabad city and if so, the details thereon;

b) whether, it is also a fact that the leasee owned Rs.24 crore to the Tourism Department; and

c) The steps taken to recover the arrears ?

HON'BLE MINISTER FOR YOUTH ADVANCEMENT, TROURISM & CULTURE : (SRI VATTI VASANT KUMAR)

a) Yes Sir, It is a fact that Andhra Pradesh Tourism Development Corporation Limited has leased out paryataka Bhavan located at Begumpet in the Hyderabad to M/s. Sri Lakshmi Gayatri Hotels Pvt. Ltd., by executing an authorization agreement on 8-8-2007 duly following tender procedure.

b) Yes, Sir, It is a fact due to non payment of dues, the lease agreement was terminated on 19-5-2009 and the lessee was evicted on 18-3-2010. The lessee owed Rs.22.05 crores upto March, 2010 which included Rs.18.22 crores of lease rental and other dues and Rs.3.82 crores of penal interest.

c) In response to the various notices and letters issued by Andhra Pradesh Tourism Corporation Limited for recovery of dues, the lesee has approached the Hon'ble High Court and the Hon'ble High Court has directed for arbitration proceedings. Arbitration is under process.

<u>పశు సంరక్షణ చట్టం అమలు</u>

L.C.Q.No. 9 ( 5055)

Sri Kandula Lakshmi Durgesh Prasad,
Sri Kanukula Janardhan Reddy,
Sri Gidugu Rudra Raju,

Will the Minister for Animal Husbandry, Diary Development be pleased to state:

a) Whether there are any proposals to preserve the cattle whether in the State;

b) Whether it has been brought to the notice that the Cattle Protection Acts are not being implemented effectively in the State; and

c) If so, the action to be taken in this regard ?

HON'BLE MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES : (SRI P. VISWAROOP)

a) Yes Sir,

b & c) whenever violations are brought to the notice, measures are taken to enforce the laws by the various authorities.

యస్ .సి . యస్‌టిల ఆధీనంలో ఉన్న భూములపై సర్వే

L.C.Q.No. 10 (5210)

Smt. Masala Padmaja
Sri Pogaku yadagiri
Sri Bommidi Narayana Rao

Will the Minister for Panchyat Raj and Rural Development be pleased to state:

a) The Distlrict and Mandal-wise statistics of survey conducted byf Rural Development Department and Velugu on the lands possessed by SCs and STs be placed on the Table of the Hosue;

b) whether it is a fact that 25.70 lakhs families possess the lands while 10.85 lakhs are landless;

c) whether it is also a fact that about 50% of the lands allotted for SCs and STs are under the enjoyment of other landlords and politicians; and

d) If so, the action taken to evict and prosecute such illegal enjoyers ?

HON'BLE MINISTER FOR PANCHATYAT RAJ AND RURAL DEVELOPMENT: (SRI K. JANA REDDY)

a) Since land is the basis for most of the poverty alleviation programmes, Department of rural Development has undertaken a comprehensive land inventory of SC and ST farmers in the State. The survey has been completed in 954 mandals and in 22,833 revenue villages. The date is under compilation and computerization and is expected to be completed by the end of March, 2011. Based on the preliminary reports, the District wise details are laid on the table of the house.

b) As per the preliminary report, out of 30,27 lakh SC & ST house holders, 17.77 lakh possess land and 12.50 lakh are landless.

c & d) As per the preliminary reports, there are some instances of alienation of the lands of SCs and STs, the full details of which will emerge only after computerisation and analysis of the database. Thereafter, action will be taken to resolve these issues as per law.

* * * * *

MR. CHAIRMAN: Now, the House is adjourned for 20 minutes Tea Break.

(Then the House adjourned at 11.15 a.m.)

12.20 pm

(THE HOUSE REASSEMBLED AT 12.20 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now, we will take-up Item Nos. II and II of Agenda.

**PAPERS LAID**

1. A copy of the 36th Annual Report of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 2008-2009, as required under Section 619-(3) of the Companies Act, 1956.

2. A copy of the 28th Annual Report of the Andhra Pradesh Handicrafts Development Corporation Limited for the year 2008-2009, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

3. A copy in each of the 1st and 2nd Annual Reports of the Hyderabad Metro Rail Limited for the years 2007-2008 & 2008-2009, as required under Section 619-A of the Companies Act, 1956.

**PAPERS PLACED**

A copy of the report on the decisions of the Business advisory Committee taken at its meeting held on 17th February, 2011.

SRI T.G.V.KRISHNA REDDY: Sir, I sought your permission to move the privilege motion in connection with the incident that took place yesterday during the Governor's Address to the Joint Session.

MR. CHAIRMAN: Yes, there is a notice of motion regarding yesterday's incident.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నిన్నటి రోజున జాయింట్ సెషన్‌లో గవర్నరు గారి స్పీచ్ సమయంలో మీరూ, డెప్యూటీ స్పీకరు గారు వేదికపై ఉన్నప్పుడు జరిగిన దాడి అమానుషమైనది. తరువాత, సభ వెలుపల కూడా శ్రీ పాలడుగు వెంకట్రావు గారి మీద, శ్రీ జయప్రకాష్ నారాయణ గారి మీద జరిగినటువంటి దాడిని సభ్యులందరూ ముక్త కంఠంతో ఖండించడం జరిగింది. గౌరవ సభ్యులు వ్యక్తం చేసిన అభిప్రాయంతోనూ, తమరు మొదట్లో చేసిన అబ్జర్వేషన్‌తోనూ ప్రభుత్వం తరపున కూడా పూర్తి కన్సర్న్ ప్రిస్క్రైబ్ చేస్తున్నాము. నిన్న జరిగినటువంటి సంఘటనలు ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. పెద్దలు శ్రీ పాలడగు వెంకట్రావు గారు చాలా ఆవేదనతో మాట్లాడుతూ, దీనిని ఏదో ఆషామాషీగా తీసుకోకూడదనే మాట చెప్పారు. లా అండ్ ఆర్డర్‌ను మెయిన్‌టేయిన్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా తన బాధ్యతను విస్మరించకుండా తప్పకుండా, ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని వారికి మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు గారు మాట్లాడుతూ, ఇది ప్రభుత్వం యొక్క వైఫల్యం అని అనడం జరిగింది. హౌస్‌లో జరిగే సంఘటనలపై ప్రభుత్వానికి ఎటువంటి అధికారాలు లేవు. దయచేసి, సీతారాములు ఈ విషయాన్ని గుర్తించి వారు అన్న పదాన్ని సరిచేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. లేకపోతే అది మరల బయటకు వేరే రకంగా పోతుంది. శాసన సభలో కాని, శాసన మండలిలో కాని, జాయింట్ సెషన్‌లో కాని జరిగే విషయాలపై ప్రభుత్వానికి ఎటువంటి అధికారం ఉండదని గౌరవ సభ్యులకు మరొకసారి తెలియజేస్తున్నాను. నిన్న జరిగినటువంటి సంఘటనల మీద మీరూ, స్పీకర్ గారు కలిసి ఎటువంటి నిర్ణయాన్ని తీసుకున్నా వాటిని అమలుపరచడానికి రాష్ట్రప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. మీరు ఎటువంటి డైరక్షన్లు ఇచ్చినా వాటిని అమలు పరచడానికి తయారుగా ఉన్నామనీ, కటువుగానే వ్యవహరిస్తామనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తూ, మీ అనుమతితో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

## RESOLUTION

SRI N. RAGHUVEERA REDDY: Chairman Sir, I beg to move that:

"It is a mockery of Democracy where people resort to force and not to reason. We have to distinguish between power of argument and argument of power (by using force). The Parliament and Legislature are places where people should speak and not to use force and articulate people's problems and not insult the Constitutional Institutions like the Governor and Speakers (Presiding Officers) which amounts to insulting their faith in Constitutional values and amounts to abuse of freedom of speech and expression.

Yesterday's brutal attack was a criminal assault on the His Excellency the Governor as an Institution and as a person and attacking the Presiding Officers (the Chairman, Deputy Chairman and Deputy Speaker) and this is a most undemocratic, uncivilized and most barbaric behaviour. It is a solemn occasion where the legislators have to show the utmost respect to the sacred values enshrined in the Constitution. Yesterday's incident in the Joint Session is a shameful act and black day in the history of our Legislature. The Address of the H.E. Governor is a solemn occasion and it is a Constitutional duty and therefore, yesterday's attack on H.E. Governor and Presiding Officers attracts serious action.

Therefore, the House unanimously resolves to condemn the unruly behaviour of some Members inside the House and attack on some Members outside the House also. The House also resolves to appeal to all the Members to uphold the dignity, sanctum and decorum of the House. Further, the House unanimously appeals the Presiding Officer to take appropriate action in the matter."

MR. CHAIRMAN: Resolution moved. The question is that

"It is a mockery of Democracy where people resort to force and not to reason. We have to distinguish between power of argument and argument of power (by using force). The Parliament and Legislature are places where people should speak and not to use force and articulate people's problems and not insult the Constitutional Institutions like the Governor and Speakers (Presiding Officers) which amounts to insulting their faith in Constitutional values and amounts to abuse of freedom of speech and expression.

Yesterday's brutal attack was a criminal assault on the His Excellency the Governor as an Institution and as a person and attacking the Presiding Officers (the Chairman, Deputy Chairman and Deputy Speaker) and this is a most undemocratic, uncivilized and most barbaric behaviour. It is a solemn occasion where the legislators have to show the utmost respect to the sacred values enshrined in the Constitution. Yesterday's incident in the Joint Session is a shameful act and black day in the history of our Legislature. The Address of the H.E. Governor is a solemn occasion and it is a Constitutional duty and therefore, yesterday's attack on H.E. Governor and Presiding Officers attracts serious action.

Therefore, the House unanimously resolves to condemn the unruly behaviour of some Members inside the House and attack on some Members outside the House also. The House also resolves to appeal to all the Members to uphold the dignity, sanctum and decorum of the House. Further, the House unanimously appeals the Presiding Officer to take appropriate action in the matter."

PAUSE

The Resolution was unanimously adopted by the House.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ గురించి చర్చించడానికి సమయాన్ని ఈ రోజు కేటాయిస్తారా లేక  సోమవారం రోజు కేటాయిస్తారా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఇప్పుడు తీసుకున్నా సరే, లేదా సోమవారమైనా సరే. మేము సిద్దంగా ఉన్నాము.

శ్రీ వై.యస్. వివేకానందరెడ్డి (వై.యస్.ఆర్. కడప): సంబంధిత మంత్రి గారు సోమవారం సమాధానం చెబుతానన్నారు కాబట్టి సోమవారం సమయాన్ని కేటాయించండి.

MR. CHAIRMAN: Yes, I will post it on Monday the 21.02.2011 after Question Hour. Now we will take-up Item IV of the Agenda.

**MOTION ON ADDRESS BY THE GOVERNOR:**

SRI B. CHANGAL RAYADU: Chairman Sir, I beg to move:

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this Fourteenth Session are deeply grateful to the Governor for the Address which he has been placed to deliver to the Members of Legislative Council on 17-2-2011".

MR. CHAIRMAN: Motion moved.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి మోషన్ మూవ్ చేసే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అధ్యక్షా, ఈ అవకాశాన్ని పురస్కరించుకొని, గవర్నరు గారి ప్రసంగంలో ఉన్న కొన్ని విషయాలను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మొట్టమొదటిగానే, రచ్చబండ కార్యక్రమం గురించి ఈ 14వ సమావేశంలో ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానాన్ని గవర్నరు గారి ప్రసంగం ద్వారా మనందరి దృష్టికి తీసుకురావడం జరిగింది. రచ్చబండ కార్యక్రమం చాలా ముఖ్యమైన కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు ప్రభుత్వం వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకొని చర్చించడానికి అవకాశం దొరికింది. రెండవది, ఈ కార్యక్రమంపై ఊహించని విధంగా ప్రజల నుండి బాగా స్పందన వచ్చింది. రచ్చబండ కార్యక్రమంలో పేర్కొన్న ఏడు అంశాలపైననే కాకుండా, వివిధ అంశాలపై కూడా ప్రజల నుండి అర్జీలు రావడం, ప్రభుత్వం కూడా స్పందించి వారికి తిరుగు రశీదులు కూడా ఇవ్వడం జరిగింది.

మ12.30

మనకి కొన్ని ఆర్థికపరమైనటువంటి కమిట్‌మెంట్స్ ఉన్నాయి. ప్రభుత్వానికి కొన్ని ఖర్చులు ఉన్నాయి. ఈ మధ్య జరిగిన రచ్చబండ కార్యక్రమంలో అజెండాలో ప్రజా సమస్యలలో ఉన్న ఏడు అంశాలలో మొట్టమొదటి అంశం పెన్షన్లు.

**పెన్షన్లు:** ఇప్పటివరకూ దాదాపు 65.25 లక్షల రూపాయలు పెన్షల నిమిత్తం ఇచ్చినప్పటికీ, ఇంకా కొంతమంది వితంతువులు, వికలాంగులు, వృద్ధులు వచ్చి తమకు పెన్షన్లు రావడం లేదని అడగడం జరుగుతోంది. ఇందులో కొన్ని కన్వర్షన్స్ ఉన్నాయి. కొంతమంది ఫిజికల్లీ హాండీకాప్డ్ వారు తమకు అర్హత ఉందని, యాభై శాతం కంటే ఎక్కువ ఉంది కాబట్టి తమకు రూ. 200 నుండి రూ. 500లు ఇవ్వమని అర్జీలు పెట్టుకుంటున్నారు. విడోలకు శాట్యురేషన్ పాయింట్ వరకూ ఇచ్చినప్పటికీ ఇంకా 15 లక్షలమంది వితంతువులు పెన్షన్ల గురించి అప్లికేషన్లు పెట్టుకున్నారని నేను భావిస్తున్నాను. ఈ రచ్చబండ కార్యక్రమంలో మొట్టమొదటిసారిగా తీసుకున్న పెన్షన్లను క్రోడీకరించి వారికి త్వరగా రిప్లై ఇచ్చి అర్హులైన వారికి ఇచ్చినట్లయితే, రచ్చబండ ఆశయం నెరవేరుతుందని నేను తమ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. ఈ పెన్షన్లలో రెండు మూడు రకాల విషయాలు నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా లెప్రసీ విషయానికి వస్తే, వాళ్లు ఎముకలకు సంబంధించిన విషయంలోనే పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారని, తమకు చర్మంలో హాండీకాప్ ఉంటే పెన్షన్ ఇవ్వడం కుదరదని చెబుతున్నారని కొంతమంది మా దృష్టికి తీసుకువచ్చారు. అయితే, ఈ విషయమై, భారత ప్రభుత్వం ఒక జీ.వోని ఇష్యూ చేయడం జరిగింది. దానిని దృష్టి లో పెట్టుకొని మరియు ఇందిరాగాంధీ ఇరవై సూత్రాల కార్యక్రమంలో కూడా దీనిని ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది కాబట్టి వీరికి రూ. 500లు పెన్షన్ ఇవ్వవలసిందిగా, అందుకు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**రేషన్ కార్డులు :** రేషన్ కార్డుల విషయమై డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు బ్రతికున్నప్పుడు అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వడం, అనర్హులైన వారిని తొలగించడం విషయమై ఏరివేత కార్యక్రమం చేపట్టిన సంగతి

అందరకూ తెలిసినదే. అయితే, అనర్హులను గుర్తించే విషయంలో అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లకుండానే విఆర్‌వోలు, విలేజ్ సర్వెంట్ ఇచ్చిన నివేదికలపై ఆధారపడి కొన్ని కార్డులు ఏరివేయడం జరిగింది. ఉదాహరణకు నేను, సంబంధిత జిల్లా కలెక్టరు ఒక గ్రామానికి వెళ్లినప్పుడు అక్కడ ఉన్న ట్రైబల్స్ తమకు ఉద్యోగాలున్నాయని కార్డులు తీసివేశారని చెప్పారు. కార్డులు పోతే పోయాయి గానీ, ఉద్యోగాలైనా ఇప్పించమని అడిగారు. అటువంటి వారికి మరల అప్పీలు చేసుకునే అవకాశమిస్తే బాగుంటుంది. అదే విధంగా, ఉమ్మడి కుటుంబాల వారు మొదట కార్డుకు అప్లై చేసుకున్నప్పుడు పిల్లవాడికి పెళ్లి కాలేదు, తరువాత పెళ్లి చేసుకున్నాడు, కోడలు వచ్చింది, బిడ్డ పుట్టింది వాళ్ల పేరును ఇన్‌క్లూడ్ చేయమని ఇన్‌క్లూజన్ కార్డులు అడుగుతున్నారు. పెళ్లి అయ్యాక వాళ్ల అబ్బాయి వేరే వెళ్లాడు, వారికి మరో కార్డును ఇవ్వమని బైఫర్‌కేషన్ కొరకు అడుగుతున్నారు. వీళ్లతోపాటు సందట్లో సడేమియా అన్నట్లు మెడలో కాస్త లావుపాటి బంగారు గొలుసు వేసుకున్న ఒకావిడ వచ్చి నాకు కూడా కార్డు కావాలని అడిగింది. నీకెందుకమ్మా కార్డు అంటే బియ్యం ఇవ్వకపోయినా ఫరవాలేదు, కార్డు ఉంటే హాస్పిటల్‌కు వెళ్లడానికి ఉపయోగపడుతుంది అందుకోసం వచ్చానని చెప్పడం జరిగింది. కాబట్టి అర్హులైన వారితోపాటు పాటు అవసరం లేని వాళ్లు కూడా వచ్చి అడుగుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఒక లక్షా తొంభైఅయిదువేల కుటుంబాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం రెండు రూపాయలు కిలో బియ్యం పథకం కింద మూడు లక్షల టన్నుల బియ్యం ప్రతి నెలా ఇవ్వడం జరుగుతోంది. అయినా, ఇంకా 25 నుండి 30 లక్షల కార్డులు కావాలని రచ్చబండ కార్యక్రమం ద్వారా తెలుస్తోంది. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం వద్దకు వచ్చే ఉంటాయి. కాన్సిల్, ఇన్‌క్లూజన్, బైఫర్‌కేషన్, కొత్త కార్డులు మొదలైనవి ఇవ్వవలసిన అవసరం ఉందని నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా మొన్న ఎలక్షన్ల సందర్భంలో అయిదు కేజీల బియ్యం ఇస్తామని అన్నారు దానిని ఆరు కేజీలు చేయవలసిన అగత్యం ఎంతైనా ఉన్నదని నేను తెలియజేస్తున్నాను. మొన్న టెంపరరీ కార్డులు ఇస్తూ, దానిపై మూడు నెలలకు సరిపడా రేషన్ కొరకు స్లిప్పులు ఇచ్చారు. మూడు నెలల తరువాత మా పరిస్థితి ఏమిటి అనే ప్రశ్న రాకుండా మూడు నెలలు కాకుండానే వారికి పర్మినెంట్ కార్డులు ఇచ్చేలాగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కొందరి దగ్గర కార్డులు ఉంటున్నాయి, గానీ బియ్యం ఇవ్వడం లేదు. కార్డులు చూపించి మా పరిస్థితి ఏమిటని అడుగుతున్నారు. మరికొందరు బియ్యమిస్తున్నారు గానీ, కార్డులు రావడం లేదని అంటున్నారు. వీటన్నింటికి తగిన చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

**ఇందిరమ్మ హౌసింగ్ :** హౌసింగ్ విషయానికి వస్తే మాకు ఇళ్లు కావాలి, మాకు ఇళ్లు కావాలి అని చాలామంది అడుగుతున్నారు. మనం శాట్యురేషన్ మూడ్‌లో దాదాపు 35 లక్షల ఇళ్లు ఇందిరమ్మ హౌసింగ్ క్రింద ఇచ్చినప్పటికీ, ఇంకా 12 లక్షల ఇళ్లు వివిధ దశలలో ఉన్నప్పటికీ ఇంకా ఇళ్లు కావాలని అడుగుతున్నారు. గతంలో స్తోమత లేదు, ఇప్పుడు స్తోమత ఉంది ఇళ్లు కట్టుకుంటాము, కనీసం స్థలమైనా ఇవ్వమని చాలామంది అడుగుతున్నారు. అధ్యక్షా, ఎలక్షన్ల ముందర ఇచ్చిన హామీల ప్రకారం వారు ఇళ్లు కట్టుకుని బిల్లులు పెడితే బిల్లులు రావడం లేదని ఇంజనీర్లను అడిగితే వాళ్లు, తమ కంప్యూటర్‌లో నిల్ చూపిస్తోందని అంటున్నారు. ఈ రచ్చబండ కార్యక్రమం ద్వారా 'ఇల్లు' కట్టుకున్న వారి 'బిల్లు'ల 'నిల్' తీసివేసి 'ఫుల్‌ఫిల్‌మెంట్ చేయడానికి గాను ఈ కార్యక్రమంలో అక్కడికక్కడే రూ 9,200 లు పేమెంట్‌ను ఇచ్చిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. అప్పుడు కూడా రేషన్ కార్డుల సమస్య అని కొందరు, రూఫ్ లెవల్ వరకూ రాలేదని కొందరు, బేస్‌మెంట్ వేసుకొని రూఫ్ లెవల్ అయిందని కొందరు చిన్న చిన్న పొరపాట్ల వల్ల ఇంకా రెండు లక్షల ఇళ్లు రాష్ట్రంలో పూర్తి కాకుండా నిలిచిపోయాయి. ఈ మొత్తం సమాచారాన్ని నేను సేకరించాను. దానిని పునరుద్ధరించ వలసిందిగా నేను కోరుతున్నాను. ఇంతకుముందు గౌరవ సభ్యులు శ్రీ పాలడుగు వెంకట్రావు గారు చెప్పారు, ఇళ్లు ఇచ్చేటప్పుడే మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నారు అని అడిగి , ఇద్దరు ఉంటే రెండు రూములు, ముగ్గురు ఉంటే మూడు రూములు శాంక్షన్ చేస్తే సరిపోయేది. ఇప్పుడు ఒకావిడ వచ్చి నాకు ఇల్లు

సరిపోవడం లేదు నాకొడుకు కోడలు ఇంట్లో పడుకుంటే నేను బయట పడుకోవలసి వస్తోంది, వాళ్లకు ఇల్లు ఇచ్చేవరకూ నా పరిస్థితి ఏమిటని అనడం జరుగుతోంది.

మ. 12.40

కాబట్టి, ఇప్పుడు పెళ్ళయిన వారికి ఇళ్లు తక్కువ వస్తున్నాయి. ఇంతకు ముందు ఉన్న ఇంటిపైన ఇల్లు వేసుకోవడానికి అవకాశం లేని పరిస్థితులు ఉంటున్నాయి. కాబట్టి అటువంటి వారికి రెండవ అంతస్థులో ఇళ్లు కట్టుకోవడానికి ఇళ్లు మంజూరుకు అవకాశం కల్పించేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేగాకుండా, కొంతమందికి రేషన్ కార్డులు లేవు, వాళ్లు ఇళ్లు కట్టుకోవడానికి బేస్‌మెంట్ వేసుకున్నా కూడా రేషన్ కార్డు లేదు కాబట్టి ఇళ్లు ఇచ్చేది లేదని, వాటిని పెండింగ్‌లో పెట్టేస్తున్నారు. వారుఈ సమస్యలన్నింటిని చెప్పి, అప్పటికప్పుడు ఒక రిప్రజెంటేషన్ ఇచ్చి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది. ఏదేమైనప్పటికీ రచ్చబండ కార్యక్రమం ద్వారా ఇళ్లు లేని వారికి ఇళ్లు ఇచ్చేవిధంగా తగిన చర్యలు తీసుకున్న ఘనత కిరణ్‌కుమార్ రెడ్డిగారి నాయకత్వంలో ఉన్నటువంటి ప్రభుత్వానికి దక్కుతుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను. అంతేగాకుండా లాండ్ ఎక్విజేషన్‌కు సంబంధించి ఇళ్లు కట్టుకోవాలంటే, కేటగిరి 3 క్రింద భూములను కొనే పరిస్థితి వస్తుంది. భూమి కొనాలంటే, డబ్బులు కావాలి. ఒక్క తూర్పుగోదావరి జిల్లాలోనే సుమారు రూ.220 కోట్లు అవసరం అని ఆ జిల్లా కలెక్టరు గతంలోనే నివేదికలు ఇచ్చారు. రాష్ట్రం మొత్తం మీద ఇళ్ళ స్థలాల కోసం సుమారు రూ.225 కోట్లకు భూములను కొనడానికి వెచ్చించవలసి ఉంది. గత సంవత్సరం బడ్జెట్ ప్రొవిజన్‌ను కేవలం సుమారుగా రూ.60 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం ఇళ్ళ స్థలాల కోసం బడ్జెట్‌లో అధిక నిధులను కల్పించాలని, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌ను స్ట్రెంగ్తెన్ చేసి, ఆ శాఖ ద్వారా నిధులను త్వరితగతిన మంజూరు అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పటికైనా రచ్చబండ కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తులన్నింటిని పరిశీలించి, ఇళ్ళ స్థలాలు మంజూరు అయిన వెంటనే వారికి డబ్బులు చెల్లించి, మిగిలిన వారికి కూడా ఇళ్ల స్థలాలు మంజూరు అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, మహాత్మాగాంధీ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ప్రోగ్రాం చాలా అద్భుతమైనది. ఈ మధ్య పల్లెలను సందర్శించినప్పుడు అక్కడ ప్రజలు మూడు రోజులకే పనులు అయిపోతున్నాయని, ఖాళీగా ఉండవలసిన పరిస్థితి వస్తోందని అంటున్నారు. నూరు రోజుల పని దినాలను నూట ఇరవై రోజులుగా చేయడం, అదేవిధంగా వారికి నూరు రూపాయలు కాకుండా, నూట ఇరవై రూపాయలు ఇచ్చే విధంగా చేయడం చాలా అభినందించతగ్గవి. అదేవిధంగా వీటన్నింటిని కూడా వ్యవసాయరంగానికి, హార్టికల్చర్‌కు, పాడిపరిశ్రమకు అనుసంధానం చేస్తామని గవర్నరుగారి ప్రసంగంలో ఉంది. ఇది చాలా అభినందించతగ్గ విషయం. వీటన్నింటిని త్వరితగతిన తీసుకువచ్చినట్లయితే రైతులకు మరింత మేలు జరుగుతుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ప్రోగ్రాం వలన గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి సామాన్యులకు రోజూ పని దొరుకుతోంది. వారి ఆదాయాన్ని కూడా పెంచారు, త్రాగే నీరుకు కూడా డబ్బులు ఇచ్చేవిధంగా ఒక ప్రణాళిక తయారుచేసి బిల్లు పెట్టినందుకు ప్రభుత్వాన్ని హర్షించక తప్పదు. ఇది చాలా మంచి పని, దీనిని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ రంగానికి, పాడిపరిశ్రమకు, హార్టికల్చర్‌కు కూడా విస్తరింపచేయాలని చెప్పడం చాలా శుభసూచకం. వీటి ద్వారా ప్రొడక్టివిటీ పెరగడమే కాకుండా, వ్యవసాయ రంగం మీద వారికి మరింత శ్రద్ధ తీసుకోవడానికి కూడా అవకాశం ఉంటుందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ఇక పావలా వడ్డీకి సంబంధించి 2008-09 నుంచి బకాయిలు ఉన్నాయి. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వస్తూనే, రచ్చబండ కార్యక్రమంలో అప్పటికప్పుడే దాదాపు 356 కోట్ల రూపాయల చెక్కులను ఇవ్వడం జరిగింది. దీంతో స్వయంసహాయక గ్రూపుల వారు చాలా ఆనందం వ్యక్తం చేశారు. దానికి తోడు పాతవి ఇస్తున్నారు,

మిగిలిన బకాయిలు 2009-10, 2010-11వి ఎప్పుడు ఇస్తారని అడుగుతున్నారు. ప్రభుత్వం వీటి గురించి కూడా తగిన చర్యలు తీసుకుని మిగిలిన బకాయిలను కూడా వారికి ఇప్పించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఆరోగ్యశ్రీకి సంబంధించి సుమారుగా రూ. 975ల వరకు డబ్బులు ఉన్నాయి. అదేవిధంగా పాము కాటుకు, కరెంటు షాకుకు సంబంధించి ఏ విధమైన చర్యలు లేవు. వీటిని ఆరోగ్యశ్రీలో చేర్చలేదు. పొలాలో పనిచేసుకుంటున్న వారికి కూడా ఆరోగ్యశ్రీలో కలపమని అర్జీలు వస్తున్నాయి. ఈ మధ్యనే బీహార్‌లోనో, ఒడిస్సా అసెంబ్లీలోకి ఒక పాము వెళ్ళిందని చెప్పారు. పొలాలలో పనిచేసుకుంటున్న వారికి పాము కాటుకు గురైన వ్యక్తులను, కరెంటు షాకుకు గురైన వారికి సంబంధించి ప్రభుత్వం ప్రాక్టికల్‌గా ఆలోచించి వారందరికీ కూడా ఆరోగ్యశ్రీలో చేర్చుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

వై.ఎస్.ఆర్. అభయహస్తం ప్రోగ్రాం గ్రామీణ ప్రాంతాలలో చాలా ప్రోత్సాహకరంగా ఉంది. దానికి సంబంధించి కూడా ప్రజలలో బాగా స్పందన వస్తోంది. ప్రజల వద్ద నుంచి తీసుకువచ్చిన రూపాయికి, ప్రభుత్వం వద్ద నుంచి తెచ్చిన రూపాయిని అందరికీ ఇస్తున్నారు. చాలా చోట్ల మేము ముందుకు వస్తున్నామంటే, ఎస్.సి., ఎస్.టి.ల బెనిఫిషరీలను తీసుకోమని ఒక నిబంధన ఉందని వారు చెబుతున్నారు. దానికి ఆరోగ్య బీమా పథకానికి ఇలాంటి నిబంధనలు పెట్టకుండా, ఎవరికైనా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.లో జాబ్ కార్డులు ఇవ్వడం లేదని అక్కడక్కడ ఆరోపణలు వచ్చాయి, వాటిని కూడా పరిశీలించాలని కోరుతున్నాను. వారు అప్లై చేసిన ఏడు రోజులలోపల వారికి ఈ జాబ్ కార్డులు ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇక రచ్చబండ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ పరమైన కార్యక్రమాలు, ప్రభుత్వ యంత్రాంగం చేయవలసిన కార్యక్రమాలు ఉన్నాయి. అంతేగాకుండా ప్రభుత్వం వద్దనున్న సర్వేలు సక్రమంగా లేనందువలన వారికి భూములను పంచలేకపోవడం జరుగుతోంది. అంతేగాకుండా, ఎలక్ట్రికల్ వైర్లు ఆ గ్రామాల మీదగా వెళ్ళడం వలన, దానిని తప్పించమని ఆ గ్రామాల ప్రజలు అడగడం వలన వాటిని తప్పించి, వేరుగా వేయడం జరుగుతోంది. ఇప్పటివరకూ జరిగిన కార్యక్రమాలు వేరు, రచ్చబండ కార్యక్రమంలో నేను, కృష్ణారెడ్డిగారు కూడా మాతో ఏకీభవించడం జరిగింది. మేము ఆ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు వారు మాకు మంచి మాంసాహారంతో కూడిన భోజనం కూడా పెట్టడం జరిగింది. రచ్చబండ కార్యక్రమంలో ఊర్లలోకి వెడితే ఆ విలువ తెలుస్తుంది. బాయ్‌కాట్ చేస్తే ఏం తెలుస్తుంది? ఇది ప్రభుత్వ ప్రోగ్రాం. ఇది కాంగ్రెస్ పార్టీ ప్రోగ్రాం కాదు, తెలుగు దేశం పార్టీ .....

శ్రీ దాడి వీరభద్రరావు : మేము బాయ్‌కాట్ చేయలేదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, రచ్చబండ కార్యక్రమం 2011వ సంవత్సరంలో ప్రధానమైనది. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు రిప్లైలు ఇచ్చి వాటిని నెరవేర్చడంలో ప్రభుత్వం అకుంఠిత దీక్ష కనపరుస్తుందని మీ ద్వారా ఆశిస్తున్నాను. ఇకపోతే, ఉగాదితో ఆరంభమయిన వికృతి నామ సంవత్సరంలో, ఆంధ్రప్రదేశ్ అంతా ప్రకృతి బదులు వికృతి విలయతాండవం చేసి, ఐదు వరదలు వచ్చి, లైలా వెళ్ళి మజ్నూలో కలిసి, జల్ వచ్చి రైతుల యొక్క దిల్‌ని కొట్టేసి, దాదాపు 50 లక్షల ఎకరాల వ్యవసాయ రంగం, ఉద్యానవన శాఖ పంటలు దెబ్బతీసినప్పుడు ఈ రైతు మొండి వైఖరితో పంటను పండించాలన్న ఉద్దేశ్యంతో, గత సంవత్సరం కన్నా మరింత ఎక్కువగా అనగా సుమారు 150 లక్షల టన్నుల కన్నా, 195 లక్షల టన్నులను అధికంగా ఉత్పత్తి చేయడం జరిగింది. ఇన్ని గండాలను ఎదుర్కొని, వాటన్నింటిని గట్టెక్కి ఇన్ని ఫలితాలు సాధించిన మన రైతు సోదరులకు, రైతాంగానికంతటికీ మన సభ ద్వారా రెండు చేతులతో దణ్ణం పెట్టవలసిన అవసరం ఉంది. అంతేగాకుండా, వ్యవసాయ రంగానికి సంబంధించి ఇప్పటివరకూ రెండు వేల కోట్ల రూపాయలను ఈ పథకం ద్వారా వరదలను ఎదుర్కొనేందుకు ఖర్చు పెట్టడం జరిగింది. అంతేగాకుండా 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ క్రింద ఒక అంశాన్ని చేరుస్తామని గవర్నరుగారి

ప్రసంగంలో చెప్పడం జరిగింది, ఇది చాలా సంతోషించదగిన అంశం. ప్రతి సంవత్సరం ఏదో ఒక కరువు, వరదలు రావడం జరుగుతోంది, రాష్ట్ర బడ్జెట్‌లో ఒక శాతం చొప్పున స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ క్రింద కొంత ఫండ్‌ను పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆ నిధులను వరదలు వచ్చినప్పుడు కానీ, లేక మరే ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు గానీ ఖర్చుపెట్టడానికి తప్పనిసరిగా ఆ నిధులను రిజర్వ్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

మ.12.50

అధ్యక్షా, రాష్ట్ర బడ్జెట్‌లో ఉన్నటువంటి నిధులలో దాదాపు 25% ఉద్యోగుల జీత భత్యాలకు సరిపోతున్నాయి, 5% పెన్షన్స్, పెన్షనర్స్ ప్రోగ్రామ్స్‌కి సరిపోతున్నాయి, అయినా కూడా పాలకుల యొక్క హిస్టరీ, జరిగిన పనులలో ఉప్పెన ఆరోజు నుంచి ఈరోజు వరకు తీసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లోని తొమ్మిది జిల్లాలు తీర ప్రాంతంలో ఉన్నటువంటి ఈ రాష్ట్రంలో తుపానుల నష్ట నివారణ చర్యలకు సమగ్రమైన నిధి అవసరమని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. ఎందుకంటే ఇది చాలా ముఖ్యమైన అంశం.

ఈ రాష్ట్ర ప్రభుత్వం జలయజ్ఞం మీద ఎక్కువ శ్రద్ధ చూపించి కొన్ని నిధులు ఖర్చు చేసి ఇప్పటివరకు పన్నెండు ప్రాజెక్టులను పూర్తి చేసి ఇరవై మూడు లక్షల హెక్టార్ల భూమిని సాగులోకి తీసుకొచ్చిన విషయం మనకందరికీ తెలిసిన విషయమే. శ్రీకృష్ణ దేవరాయలు చెరువులు కట్టించారు, చెరువులతోనే సాగు వచ్చింది. ప్రభుత్వం మైనర్ ఇరిగేషన్ మీద ఎక్కువ శ్రద్ధ చూపడం లేదనిపిస్తున్నది. కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో మైనర్ ఇరిగేషన్ గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నదని గవర్నర్ గారి ప్రసంగంలో రావడం చాలా హర్షించదగిన విషయం. యాభై, వంద ఎకరాలు సాగు చేసుకునేందుకు అక్కడికక్కడే చెరువులు కట్టించాలి. చెరువుల వల్ల యాభై వేల నుంచి అరవై వేల రూపాయల వరకు ఎకరానికి ఖర్చవుతుంది. అదే మేజర్ ప్రాజెక్టులైతే అయిదు లక్షల నుంచి ఆరు లక్షల వరకు ఖర్చవుతాయి. ఎకరానికి యాభై వేలెక్కడ, అయిదు లక్షలెక్కడ. చెరువులు గనుక తవ్వుకుంటే చెరువులలో ఉన్న నీటితో సాగు చేసుకుని పంటలు పండించుకుంటే వలసలు లేని రాష్ట్రంగా తయారవుతుంది. అదే మేజర్ ఇరిగేషన్‌కి పోతే ల్యాండ్ అక్విజిషన్ ఇబ్బంది, వాళ్లకు పునరావాసం కల్పించేందుకు వాళ్లను వలస పంపించే పరిస్థితులు వస్తున్నాయి. రెండు మూడు సంవత్సరాలు బాగా కృషి చేసి ఎక్కడైతే చెరువులు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందో వాటి మీద ఎక్కువ కాన్సంట్రేట్ చేసి, అవసరమైతే జలయజ్ఞాన్ని టెంపరరీగా పక్కన పెట్టి మైనర్ ఇరిగేషన్‌ను అభివృద్ధి పర్చాలని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

అదే విధంగా, జపాన్ వారి సహాయంతో రూ.490 కోట్లతో ప్రాజెక్టులు తీసుకొస్తున్నామన్నారు, అదే విధంగా అప్‌లిఫ్ట్ కింద 55 ప్రాజెక్టులను తీసుకురావడం వంటివన్నీ కూడా మైనర్ ఇరిగేషన్ మీద ఈ ప్రభుత్వానికున్న శ్రద్ధను చూపిస్తున్నది. అంతే కాకుండా, మైనర్ ఇరిగేషన్‌ను అభివృద్ధి చేసే విధంగా కూడా తగు చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

పంచాయతీరాజ్ విభాగంలో 2000 సంవత్సరంలో లింక్ రోడ్లన్నింటికీ కనెక్టివిటీ కోసం ఒక మ్యాప్ వంటిది తయారు చేసి పనికి ఆహార పథకం, జన్మభూమి వంటివాటన్నింటినీ కాన్సంట్రేట్ చేసి రోడ్లు మాత్రం వదిలేశారు. అవన్నీ కనెక్టివిటీ కింద చూపించినందువల్ల వారు కోరినట్లుగా అట్రాక్ట్ కాకుండా పోయాయి. ఈ రాష్ట్రంలో 68,500 కిలో మీటర్లు పంచాయతీరాజ్ రోడ్స్ ఉన్నాయి. ఇప్పటి వరకు PMGYS కింద 22,000 కిలో మీటర్ల రోడ్లు మాత్రమే వేయగలిగారు. ఇంకా 15,000 కిలో మీటర్లు వేరే ఫండ్స్ అంటే నాబార్డ్ కావచ్చు ఇంకొకటి కావచ్చు తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో రోడ్లు లాంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందించే నిధుల కోసం ఖమ్మం

జిల్లాలో 157 కిలో మీటర్లు రూ.197 కోట్లతో లెఫ్ట్ వింగ్ కోసం తయారు చేయడం జరిగింది. అదే విధంగా 298 బ్రిడ్జెస్‌ను రూ.449 కోట్లతో చెకప్ చేయడం జరిగింది. దివాకర్‌రెడ్డి గారు గానీ బొత్స సత్యనారాయణ గారు కానీ పంచాయతీరాజ్ మినిస్టర్స్‌గా ఉన్నప్పుడు కొంత ఎఫర్ట్ మాత్రం జరిగింది. ఇంకా ముప్పై రెండు వేల కిలో మీటర్ల రోడ్డు కవర్ కాలేదు. PMGSY కింద తీసుకోవలసిన గ్రామాలలో రోడ్డు పొడవు ఎక్కువగా ఉన్నది. ఇప్పటివరకు రూ.4,500 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వ గ్రాంటు కింద క్లెయిం చేసి మనకిస్తే కేవలం రూ.3,400 కోట్లు మాత్రమే సద్వినియోగం చేసుకోగలిగారు. అది కూడా అయిదు వందల మీటర్ల లెంగ్త్ మరియు అయిదు వందల జనాభా గల గ్రామాన్ని దృష్టిలో పెట్టుకుని క్లస్టర్ తయారు చేయమంటే అప్పుడు లింక్ రోడ్లని, కనెక్టివిటీ రోడ్లని తీసుకొచ్చినదాని వల్ల, మట్టి రోడ్లు, డాంబర్ రోడ్లు తీసుకొచ్చినదానివల్ల మిగిలిన గ్రామాలు హెడ్ క్వార్టర్స్ అయినప్పటికి కూడా వాటికి రోడ్డు సౌకర్యం లేకుండా పోతున్నది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకొచ్చిన ప్రతి ఒక్క వంద రూపాయలలో పన్నెండు రూపాయలు వ్యాట్ రూపంలో గానీ, ట్యాక్స్ రూపంలో గానీ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. నాలుగు వేల రెండు వందల కోట్లకు గాను దాదాపు రూ.500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి పన్ను రూపేణా వస్తుంది. ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లెటర్ రాసి 32,000 కిలోమీటర్లు PMGSY కింద వచ్చే విధంగా అవసరమైతే అన్ని గ్రామాలను తిరిగి చూసి ఫలానా ఫలానా గ్రామానికి రోడ్డు లేదు, వారు కోరినట్లుగా అట్రాక్ట్ చేసే విధంగా 2000 సంవత్సరంలో జరిగిన పొరపాట్లను రెక్టిఫై చేయాల్సిన బాధ్యత ఉన్నదని పంచాయతీరాజ్ శాఖ గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

అదే విధంగా PRGF పదమూడు జిల్లాలకు ఇస్తున్నారు. పదమూడు జిల్లాలలో కూడా అయిదో సంవత్సరం కూడా ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసిన నిధులను పదిహేను రోజులలో లోకల్ బాడీస్‌కు అందజేయాలి, లేనిచో ఆ మొత్తానికి పీనల్ ఇంట్రస్ట్ చెల్లించాల్సి ఉంటుంది. ఆ నిధులను లోకల్ బాడీస్‌కు ఇచ్చినట్టు ఇచ్చి ఫ్రీజింగ్ పెట్టడం వల్ల పనులు చేసిన వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. 13th ఫైనాన్స్ కమిషన్ నిధులు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫండ్ కాబట్టి దాని మీద ఫ్రీజింగ్ ఉండకూడదని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. అందుకోసం తగు ఆదేశాలిచ్చి గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు పనులు జరిగే విధంగా మౌలిక వసతులు కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉన్నదని చెబుతున్నాను. ఈ మధ్య కాలంలో వచ్చిన వివిధ రకాల తుపానుల వల్ల రోడ్లన్నీ పాడైపోయాయి. వాటికి కూడా తక్కువ నిధులతో అంటే కేవలం రూ.450 కోట్లు ఇస్తే స్కూల్ బిల్డింగులకు కావచ్చు, లేదంటే రోడ్ల మరమ్మత్తులకు కావచ్చు వీటన్నింటికీ తీసుకుంటే మెయింటెనెన్స్‌కు సరిపోయే విధంగా గ్రాంట్ వచ్చింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం దాని మీద కొంచెం శ్రద్ధ పెట్టి రోడ్లన్నీ రిపేర్ చేయించే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి లింక్ రోడ్లు బాగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా బి.టి రోడ్లు వేయడంద్వారా గ్రామీణ ప్రజల సమస్యలను తీర్చడానికి అవకాశముంటుంది కనుక ఆ రోడ్ ఫెసిలిటీని కల్పిస్తే బాగుంటుందనేది మొదటి నుంచి కూడా నా వ్యక్తిగత అభిప్రాయం. ఇంతకు ముందు చెప్పినట్లుగా బడి, రోడ్డు, బల్బు, బస్సు సౌకర్యాలు గనుక గ్రామాలలో కల్పించగలిగితే గ్రామీణ ప్రాంతాలలో యాభై శాతం దరిద్రం పోతుందని నా అభిప్రాయం .

మేం మా అష్యూరెన్స్ కమిటీ తరఫున గిరిజన ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఆ గ్రామంలో బోరు ఉందా అని నేను అడిగితే బోరు ఉందన్నారు. అసలు ఆ గ్రామానికి రోడ్డే లేకపోతే బోరు బండి ఎలా వెడుతుంది. హెలికాప్టర్‌లో ఏమైనా వెళ్లి బోరు వేశారా అని నేను అడిగాను. కొన్ని గిరిజన ప్రాంతాలలో బోరు లేనటువంటి పరిస్థితి, త్రాగు నీరు కూడా లేనటువంటి పరిస్థితిని మనం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

ఇప్పటివరకు గ్రామాలలో PMGSY మీద ఎక్కువ శ్రద్ధ పెట్టి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఎక్కువ నిధులు చేపట్టాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నదని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

ఎలక్ట్రిసిటీ గురించి చెప్పాలంటే ఇప్పటివరకు 2.25 పంప్‌సెట్లకు కరెంట్ ఇవ్వడం జరుగుతున్నది. అయినా కూడా ఇంకా రెండున్నర లక్షల అప్లికేషన్‌లు పెండింగులో ఉన్నాయని అంటున్నారు. ప్రభుత్వం చాలా పెద్ద మనసుతో 1,50,000 పంప్ కనెక్షన్స్ ఇవ్వడానికి ప్రతిపాదించింది. ఎంత త్వరితగతిన పంప్ కనెక్షన్స్ ఇవ్వగలిగితే వ్యవసాయ రంగానికి మేలు చేసినవారవుతారు. ఎలక్ట్రిసిటీకి అప్లై చేయగానే సప్లై ఇస్తే రైతు చాలా ఆనందంగా ఫీల్ అవుతాడు. దీని మీద దాదాపుగా రూ.అయిదు వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా భరిస్తున్నది. అది ఆషామాషా పని కాదు. రైతులకు అయిదు వేల కోట్ల రూపాయలు ఇచ్చినా సరే ఇంకెంతైనా సరే అది తక్కువే అవుతుంది.

గత ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఏడు గంటల నుండి తొమ్మిది గంటల ఉచిత కరెంట్‌నిస్తామనే మాట చెప్పాము గనుక అది అమలు చేయాల్సిన బాధ్యత తప్పనిసరిగా ఈ ప్రభుత్వం మీద ఉన్నదని నేను చెబుతున్నాను.

అగ్రికల్చర్ సర్వీస్ చార్జెస్‌కు ఎంత త్వరితగతిన తాత్కాలిక పేమెంట్ కింద నిర్ణీత మొత్తం వసూలు చేసి కొత్త కనెక్షన్లను రిలీజ్ చేశారు. తాత్కాలికమైనవన్నీ మెయిన్ స్ట్రీమ్‌లోకి తీసుకొచ్చి రైతులకు ఊరట కల్పించి వారు కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వాలని మీ ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

గవర్నర్ గారి ప్రసంగంలో విద్య గురించి, మధ్యాహ్న భోజన పథకం గురించి చెప్పారు. మధ్యాహ్న భోజనం పథకంలో పిల్లలకు భోజనం పెడుతున్నారు. భోజనం తయారు చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకేమో రెండు మూడు నెలలకు గాని డబ్బులు రావడం లేదు. వారికేదైనా ప్రభుత్వం తరపునుంచి ఏదైనా బ్యాంకుతో టై అప్ చేయించి వారికి లోన్‌లు ఇప్పించి వంట చేసిన ఏజెన్సీలకంతా అడ్వాన్స్ రూపంలో డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మీ పైన ఉన్నది.

మ. 1.00

వాళ్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా వాళ్లకు లోన్లు ఇప్పించి, వడ్డీ చేసిన ఏజెన్సీలకంతా అడ్వాన్స్ రూపంలో డబ్బులిచ్చే విధంగా చర్య తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికుంది. ఇందులో ఉండే సమస్యేమిటంటే, అంగట్లో అప్పివ్వడం లేదంటారు, ఏమయ్యా నీవు అప్పివ్వడం లేదంటే, నీవు డబ్బివ్వడం లేదని అంటున్నారు. దీనికి పరిష్కార మార్గమేమిటంటే, వడ్డీలకు డబ్బులిచ్చే ప్రతి ఏజెన్సీకి ఇంత పర్మిట్ వరకు అవసరమనుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం పూచీకత్తుగా ఉండే దిశగా అప్పు ఇప్పించే విధంగా చర్య తీసుకోవాల్సిన ఆగత్యం ఎంతైనా ఉంది.

అధ్యక్షా, నేను గత ప్రభుత్వాలతో కంపేర్ చేయడం లేదు. ఉదాహరణకు పెన్షన్స్ ఉన్నాయి, ప్రతి నెల ఒకటవ తారీఖు నుంచి ఐదవ తారీఖు లోపల సుమారుగా 150 కోట్ల రూపాయలు పేద ప్రజానీకానికి, వితంతువులకు, వికలాంగులకు అదే విధంగా వృద్ధులకు పెన్షన్ రూపంలో అందుతోంది. గతంలో ఈ విధంగా ఉండేడిది కాదు. పరిస్థితి మారిపోయింది.

ఇక్కడ పాజిటివ్‌గా మాట్లాడుకోవాలి. ప్రభుత్వ పని అంటే ఆరు నెలలు జరుగుతుంది. అలా ఆరు నెలలు జరుగకుండా ఉండేదానికి ఏదైనా మార్గం చూడాలి. ఆ విషయంలో అవసరమనుకుంటే ప్రభుత్వమే పూచీకత్తుగా ఉండి వాళ్లకు లోన్లు ఇప్పించేందుకు, దానితో వాళ్లు ఉప్పో, పప్పో కొనుక్కుని, పేద బిడ్డలకు పట్టెడన్నం పెట్టేందుకు కావల్సిన చర్యలు తీసుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను తప్ప వేరే విధంగా కాదు.

అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా పేద విద్యార్థులకు దుస్తులిస్తున్నారు. సంవత్సరానికి నాలుగు జతల దుస్తులు, అదే విధంగా రెండు జతల బెడ్ షీట్స్ ఇస్తున్నారు, ఆ విషయంలో ఇప్పటికే పెండింగ్‌లో వున్న బిల్లుల చెల్లింపుకు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చివరగా అమలులో ఉన్న 16.6 శాతం ఎస్సీ కాంపొనెంట్, 6.7 శాతం ఎస్టీ కాంపొనెంట్ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాల కాలాన్ని పరిగణనలోకి తీసుకుంటే, అంత రీతిలో ప్రభుత్వం ఖర్చు పెట్టలేదేమోననిపిస్తోంది. ఒకసారి ప్రభుత్వం దాన్ని తిరుగతోడి వారి సంక్షేమం కోసం కేటాయించిన శాతాన్ని అంటే ఎస్సీ కాంపొనెంట్‌ను మరియు ట్రైబల్ సబ్ ప్లాన్ ప్రకారం వారికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ, అధ్యక్షా, నిన్న జరిగినటువంటి సంఘటనపై నేను ఒక మాట చెప్పదలచాను. ప్రజాస్వామ్యాన్ని కించపరిచే విధంగా జరిగినటువంటి అలాంటి సాంప్రదాయం మీద మాట్లాడదలచాను.

అధ్యక్షా, ఆ విషయాన్ని రచ్చ చేసినటువంటి వాళ్లు అసెంబ్లీలో కూర్చొని, రచ్చ చేయని వాళ్లు బయట ఉన్నారు. రచ్చ చేసినటువంటి వాళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. గవర్నర్ గారు అంత ఓపికతో, అన్ని అవమానాలకు గురై కూడా, ప్రక్కనే మీరు, గౌరవ డిప్యూటీ స్పీకర్ గారే నిలువెత్తు ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నారు. ఏమి జరిగినా కూడా వారు ఏ మాత్రం బాధపడినట్టుగా కనబడకుండా ఉభ య సభలనుద్దేశించి ప్రసంగించారు. ఆ విషయంలో గవర్నర్ గారిని అభినందిస్తూ, అంతటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా తాను రాజ్యాంగ నిబద్ధతకు నిలబడి ప్రసంగించినందుకు వారికి నేను మీ ద్వారా ప్రత్యేకమైనటువంటి దన్యవాదాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: అందుకే గవర్నర్ గారు స్థిత ప్రజ్ఞుడు.

(సభలో నవ్వులు)

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, నిన్న రాష్ట్ర గవర్నర్ గారైన శ్రీ ఇ.ఎస్.ఎల్ నరసింహన్ గారు ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించినటువంటి ఆ ప్రసంగానికి నా పూర్తి మద్దతును నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేగాకుండా నేను మద్దతు తెలియజేయడానికి నాకు అవకాశం ఇచ్చిన మీకు నా హృదయపూర్వకమైన దన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్ర గవర్నర్ గారు ఆయన ప్రసంగంలో ప్రప్రథమంగా స్పృశించినటువంటి అంశం గురించి ఇప్పుడే మిత్రులు చెప్పి ఉన్నారు. ఈనాడు రచ్చబండ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులందరు కూడా ప్రజా సంక్షేమం కోసం ఏ విధంగా పాటుపడ్డారు, ఏ విధంగా శ్రమించారనే విషయాన్ని ఆయన ప్రత్యేకంగా వక్కాణించడం జరిగింది. ఆ విషయమై ఈనాడు చూసినట్లైతే ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా, నిరుపేదల జీవితాలకు అండగా, సమస్యల పరిష్కారానికి ఒక వేదికగా ఎంతో ప్రయోజనకారిగా, సామాన్యుడికి బాసటగా నిల్చిందీ రచ్చబండ కార్యక్రమమనేది

అందరికీ తెలిసిందే. దానిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సామాన్యుడికి ఏ విధమైన ప్రయోజనకారి అనే విషయాన్ని ఇప్పటికే మిత్రులు తెలియజెప్పారు. ఆ విషయాన్నే మరొకసారి చెప్పి సమయాన్ని వృదా చేయడానికి నేను ప్రయత్నించను.

అధ్యక్షా, ఈ మధ్యకాలంలో ప్రజా ప్రతినిధులకు గానీ, ప్రజలకు గానీ కొంత సంబంధబాంధవ్యాల్లో కాస్తా మధ్య దూరం పెరిగిన విషయం మనకందరికి తెలిసిందే. గడచిన సంవత్సర కాలంలో జరిగినటువంటి అనేకమైన సంఘటనలు, జరిగినటువంటి అనేకమైన విషయాలను చూసినప్పుడు కాస్తా ఇబ్బంది కల్గడం వల్ల ప్రజలతో ఆ సత్సంబంధాలు నెరవడంలో మనం కాస్తా ఇబ్బంది పడిన మాట వాస్తవం. ఆ విషయం అందరికి తెలిసిందే. ప్రభుత్వ పథకాలు ప్రజల ముంగిటకు వెళ్లడానికి ఇది ఎంతో దోహదకారిగా ఉంటూ, అదే విధంగా దానిలో ఉన్నటువంటి లోటుపాట్లన్ని కూడా తెలుసుకోవడానికి ఇది మనమంతా చాలా చక్కగా ఉపయోగించుకున్నాం, మనమంతా అలా ఉపయోగించుకోవడం ద్వారా ప్రజలకు ఎంతో చేరువయ్యామనే విషయాన్ని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రెండో విషయాన్ని చూసినట్లైతే 2010-11వ సంవత్సరంలో ఈ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేనటువంటి విధంగా ప్రకృతి వైపరీత్యాలు, ఈ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసినటువంటి సంఘటన మనకందరికి తెలుసు. దీన్ని మనం 2010-11వ సంవత్సరపు విపత్తుల సంవత్సరంగా అభివర్ణించినా తప్పులేదని నేను భావిస్తున్నాను. అంటే ఆ కాలంలో జరిగినటువంటి ఆ విపత్తులను మనం చూసినట్లైతే, ఒక వైపు జల్ తుఫాన్ కానివ్వండి లేదా లైలా తుఫాన్ కానివ్వండి, ఇంకా అత్యధికమైనటువంటి వర్ష పాతం కానివ్వండి, ఏదేమైనప్పటికి అనేకమైన సంఘటనలు రాష్ట్రంలో జరగడం వల్ల యావత్ రాష్ట్రమంతా కూడా, ఆ కాలంలోనే కృష్ణా నదికి వరదలు రావడం కూడా మనకు తెలిసిందే. ఈ పరిస్థితులన్నింటిని చూసిన తరువాత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుందనేటటువంటి భావనతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు ఏ విధంగా నెట్టుకెడుతుందనే అనుమానం ఉన్నటువంటి ఆ పరిస్థితుల్లో కూడా వాటిని అధిగమించి ముందుకు వెళ్లిందీ ప్రభుత్వమని గొప్పగా చెబుతున్నాను. అందుకు దోహదకారులైనటువంటి రాష్ట్ర ప్రభుత్వ అధినేతను కూడా నేను ఈ సందర్భంగా ప్రశంసిస్తున్నాను. ఆ విషయంలో చూసినట్లైతే, గడచిన సంవత్సరం ఈ విపత్తుల కారణంగా వ్యవసాయ రంగం ఎంత దెబ్బతిన్నదనే విషయం మనకందరికి తెలిసిందే. సుమారుగా యావత్ రాష్ట్రంలో 20 లక్షల హెక్టార్లల్లో, ఈ విపత్తులు, ఇబ్బందుల వల్ల మనం ప్రొడ్యూస్ చేయాల్సినటువంటి ఆహార దాన్యాలను చేయలేనటువంటి పరిస్థితిని ఎదుర్కొన్నాం. 2010-11వ సంవత్సరంలో మనమంతా ఆశించింది. ఏమిటంటే, ఈ రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 2 కోట్ల 10 లక్షల మెట్రిక్ టన్నులు సాధిస్తామనేటటువంటి భావనతో మనమంతా ఎంతో అనందంగా ఉన్నటువంటి పరిస్థితుల్లో ఈ తుఫాన్ బీభత్సం గానీ, విపత్తుల వల్ల గానీ రాష్ట్రంలోని ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గడం జరిగింది. కానీ ఇంతటి విపత్కర పరిస్థితి వచ్చినప్పటికి కూడా, ఈ రోజున 1 కోటి 90 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను, రాబోయేటటువంటి రోజుల్లో సాధించేటటువంటి ప్రక్రియలో మనమంతా ముందుకు వెళుతున్నామనే విషయాన్ని నేను మీ ద్వారా ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నా ను.

2009-10వ సంవత్సంలో ఎదురైన పరిస్థితులతో పోల్చినట్లైతే, ఈ సంవత్సరం రాష్ట్రంలోని ఆహార ధాన్యాల ఉత్పత్తి 1 కోటి 56 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉందని, ఆ కాలంతో పోలిస్తే కొంత ఈ సంవత్సరం పరిస్థితి ఊరట కల్గించే విధంగా ఉందనేది మనకు కనబడుతోంది. అందుకు మనమంతా కూడా సంతోషించాలని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నాడు సంభవించిన విపత్తులకు రాష్ట్రం ఏ విధంగా స్పందించింది, అహర్నిశలు కూడా ఆ సమయంలో సచివాలయంలో ఆనాటి ముఖ్యమంత్రిగారైన శ్రీ రోశయ్య గారు ఏ విధంగా సూపర్‌వైజ్ చేశారనే విషయం కూడా మనకందరికి తెలిసిందే. ఆనాడు ఆ విపత్తుల కోసం 2,000 కోట్ల రూపాయలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక మాంద్యం ఉన్నప్పటికి కూడా ఖర్చు పెట్టగల్గింది. రైతాంగానికి ఊరట కల్గించాలనే ఉద్దేశంతో, తద్వారా రాష్ట్ర ప్రగతి

సాధించాలనేటటువంటి ఉద్దేశంతో ఆ విధంగా ఖర్చుపెట్టగల్గిందనేది ఎంతైనా అభినందనీయమని నేను ఈ సందర్భంగా మరొకసారి మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. దేశంలో ఆహార ద్రవ్యోల్బ ణం ................

1.10PM

అధ్యక్షా, దేశంలో ఆహార ద్రవ్యోల్బణం 2011 జనవరి 13వ తేదీకి చూసినట్లయితే 13.91 శాతానికి పెరిగింది. జనవరి నెలలో టోకు ధరల ద్రవ్యోల్బణం 18.43 శాతానికి పెరిగింది. ఇటువంటి పరిస్థితిలో రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి, నిరుపేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఈ నిత్యావసర వస్తువులను సరఫరా చేయడం, ధరలను నియంత్రించడం ద్వారా దీనిని అధిగమించే పరిస్థితి ఉంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో ఈనాడు సుమారు 2.25 కోట్ల రేషనుకార్డుదారులకు నిత్యావసర వస్తువులను సరఫరా చేస్తున్నాము. దీనిలో 1.95 లక్షల మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందిస్తోంది. పామాయిల్ ఒక కేజీ రూ.35కే అందచేయడం జరుగుతోంది. కందిపప్పు రూ.50లకే సరఫరా చేయడం జరుగుతోంది. ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం సామాన్య మానవుడి తిండికి ఇబ్బంది లేకుండా చేయాలనే ఆలోచనతో ఒక కేజీ బియ్యాన్ని రెండు రూపయలకే సరఫరా చేయడం వల్ల ప్రతి నెల మూడు లక్షల మెట్రిక్ టన్నులు అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల కల్పన ద్వారా రూ.3,005 కోట్లు. రాష్ట్ర ప్రజలందరికి కూడా ఆనందంగా ఉందనే ఆశతో ఖర్చు పెడుతోంది. రాష్ట్ర ప్రగతి రేటునుచూసినట్లయితే, సంతోషకరంగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2005-06 నుండి 2009-10వ సంవత్సరం వరకూ రాష్ట్రంలో 8.7 శాతం వార్షిక సగటు వృద్ధి రేటు నమోదు అయింది.

ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైనది వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలు. రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు వెళుతున్నందుకుగాను అందరి సహకారం ఉన్నందుకు సంతోషంగా ఉంది. 2008వ సంవత్సరంలో చూసినట్లయితే, ఆర్థిక మాంధ్యం యావత్ దేశమే కాదు, ప్రపంచాన్నే గడగడ వణికించింది. అటువంటి పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల ఉత్పత్తులు 2010-11వ సంవత్సరంలో చూసినట్లయితే, 8.89 శాతానికి పెరగడానికి ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి చర్యలే కారణమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వృద్ధి రేటు దేశ స్థాయిలో చూసినట్లయితే 8.6 శాతం, రాష్ట్ర స్థాయిలో 8.8 శాతం ఉందంటే, రాష్ట్ర ప్రభుత్వం సజావుగా ప్రగతి పథంలో ముందుకు వెళుతోందని తెలుస్తోంది. తలసరి ఆదాయం రాష్ట్రంలో 2005-06వ సంవత్సరంలో రూ.28,500 ఉండగా 2010-11వ సంవత్సరంలో రూ.60,224కి చేరుకున్నది. దీనినిబట్టి రాష్ట్రంలోని ప్రజానీకం ఏ విధంగా ముందుకు వెళుతున్నారో తెలుస్తోంది. ఈ ఐదు సంవత్సరాల కాలంలో పెరిగిన అభివృద్దే దీనికి తార్కాణం. 2004 నుండి 2009 వరకూ ఉన్న ఐదు సంవత్సరాలు చూసినట్లయితే రాష్ట్రానికి రావలసిన రాబడి సాలీనా 25 శాతం పెరిగింది. తద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి దోహదమయింది. 2009-10వ సంవత్సరంలో 24 శాతం పెరిగింది. ఇటువంటి రాబడి వల్ల మనం మంచి కార్యక్రమాలు చేపట్టడానికి దోహదపడుతుంది.

రాష్ట్రంలో తీవ్రమైన తుఫాను సృష్టించిన ఉపద్రవం వల్ల సంరక్షణ, సహాయ పునరావాస కార్యక్రమాలకు రూ.2,000 కోట్లు ఖర్చు పెట్టడం ద్వారా ఆదాయ స్థిరీకరణకు కొంత ఇబ్బంది అయింది. ఏది ఏమయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పారదర్శక పాలనను పేద, సామాన్య ప్రజలకు అందించాలనే లక్ష్యాన్ని చేరడానికి మనందరం కృషి చేయాలని గుర్తుచేస్తున్నాను.

జాతీయ ఉపాధి హామీ పథకం, యావత్ దేశంలో మన రాష్ట్రంలో మనం ఉపయోగించుకున్నంతగా ఎక్కడా లేద ని సగర్వంగా చెప్పుకోవచ్చును. దీనికి సంబంధించి ఈ సంవత్సరం చూసినట్లయితే, రూ.3,103 కోట్ల వేతనాలను

చెల్లించిన ఘనత యావత్ భారత దేశంలో మన రాష్ట్ర ప్రభుత్వానికే దక్కింది. పని దినాలను కూడా సంవత్సరానికి 100 నుండి 120 రోజులకు పెంచింది.

మహిళలకు స్వయం సహాయక గ్రూపుల ద్వారా ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలనే దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలతోబాటు పావలా వడ్డీకి రుణాలను ఇవ్వడం జరిగింది. 9,75,000 మంది దాదాపు 1,09,000 స్వయం సహాయక బృందాలలో ఈనాడు ఎంతో ఆనందంగా ఉన్నారు. మొత్తం దేశ వ్యాప్తంగా చూసినట్లయితే, మన రాష్ట్రంలో స్వయం సహాయక గ్రూపుల వృద్ధి రేటు 28 శాతంగా ఉంది. దీనికిగాను రాష్ట్ర ప్రభుత్వ అధినేత అయిన కిరణ్‌కుమార్ రెడ్డిగారిని అభినందిస్తున్నాను.

ఈ రాష్ట్రంలో సుమారుగా 3,000 టియంసి నీరు సాగరంలో కలిసే తరుణంలో ప్రతి నీటిబొట్టును సరంక్షించుకోవాలనే ఉద్ధేశ్యంతో నాటి ప్రియతమ ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి ఆశయం మేరకు జలయజ్ఞం ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా 86 భారీ, మధ్య తరహా ప్రాజెక్టులను తీసుకోవడం ద్వారా 97,50,000 ఎకరాలకు సాగునీరు అందించాలనే ఆశ యంతో ప్లాన్ చేయడం జరిగింది. ఇప్పటివరకూ సాధించిన ప్రగతిని చూసినట్లయితే, 22,94,000 ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత మనకే దక్కింది. 3,80,000 ఎకరాలకు స్థిరీకరణ ఏర్పాటు చేయడం వల్ల 26,00,000 ఎకరాలకు సాగునీరు స్థిరీకరణకు దోహదపడింది. ఇప్పటికి 12 ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కింది. రాష్ట్రంలొ ఉన్న ప్రజానీకానికి, ముఖ్యంగా నిరుపేదలకు సరైన గూడు ఉండాలనే ఆలోచన మేరకు ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఇప్పటివరకూ సుమారు 33,67,000 గృహాలు పూర్తి చేయడం జరిగింది. 13,29,000 గృహాలు పూర్తయ్యే దశలో ప్రస్తుతం ఉన్నాయి. 47 లక్షల గృహాలు గడచిన 6 సంవత్సరాల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఘనత దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదు.

ఆరోగ్యశ్రీ గొప్ప పథకం. నిరుపేదలకు గొప్ప ధీమా. గొప్ప సంజీవని. యావత్ భారతదేశంలో, ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఈ కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో చూస్తున్నాము. గడచిన సంవత్సరం చూసినట్లయితే, రూ.925 కోట్లు దీనికి ఖర్చు పెట్టడం ద్వారా నాణ్యమయిన వైద్యం సామాన్యులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కింది. రాష్ట్ర అధినేత దానిని కొనసాగించే ప్రక్రియలో ఉన్నారు. దానికిగాను మరింత మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించే ప్రక్రియ ఎంతయినా అభినందనీయం.

విద్యా సాధికారత కూడా రాష్ట్రానికి ఎంతో దోహదపడుతుంది. ప్రథమంగా ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం వల్ల వారికి ఏ విధమైన ఇబ్బంది లేకుండా, వారి మనసంతా చదువు మీద కొనసాగించాలనే ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేయడంవల్ల 74 లక్షల మందికి మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం అభినందనీయం. ఏ రాష్ట్రమైనా ప్రగతి సాధించాలంటే, ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో మౌలిక సదుపాయాలు సరైన పద్ధతిలో లేకుంటే స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తలు ఈ రాష్ట్రానికి రారు. ఈ రాష్ట్రంలో ఉన్న మౌలిక సదుపాయాలు దేశ అభిద్ధికి తోడ్పడతాయి. కావున రాష్ట్ర ప్రభుత్వం దానిని కంకణంగా కట్టుకున్నది. పారిశ్రామిక రంగంలో ఉన్న ప్రగతిని చూసినట్లయితే భారీ పరిశ్రమలకు రాయితీ ఇవ్వడం ద్వారా స్వదేశీ, విదేశీ పరిశ్రమలను ఏ విధంగా ఆకర్షించగలిగామో తెలుస్తోంది. అది ఎంతో అభినందనీయం. భారీ పరిశ్రమలే కాకుండా, చిన్న తరహా పరిశ్రమలకి ఊరట కల్పించాలనే ఉద్ధేశ్యంతో చిన్న తరహా పరిశ్రమలకు పావలా వడ్డీకి రుణాలు అందచేయడమనే రాష్ట్ర ప్రభుత్వ ఆశయం ఎంతైనా ముదావహమని తెలియచేస్తున్నాను.

మ.1.20

అధ్యక్షా, మౌలిక సదుపాయాల విషయానికి వస్తే.. రాష్ట్రంలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల గురించి ఒకసారి ఆలోచన చేద్దాం. నాణ్యమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆశయమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కృష్ణపట్టణం ఓడ రేవు నిర్మాణం ఇప్పటికే ప్రగతిని సాధించి, క్రియను కూడా మొదలు పెట్టడాన్ని చూస్తున్నాం. అదే విధంగా, మచిలీపట్టణం, నిజాంపట్టణం ఓడరేవులు కూడా అనతి కాలంలోనే ప్రగతిని సాధించే స్థితిలో ఉన్నాయని తెలియజేస్తున్నాను. అదే విధంగా, విశాఖపట్టణానికి దగ్గరలో ఉన్నటువంటి నక్కపల్లి ప్రాంతంలో అల్యూమినియం ఎగుమతులు, దిగుమతుల కోసం ఒక మినీ పోర్టును ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతను వ్యక్తం చేయడం ఎంతైనా హర్షనీయమని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఒకప్రక్క ఓడ రేవులను అభివృద్ధి చేసుకుంటూ, మరొక ప్రక్క విమానాశ్రయాలను కూడా అభివృద్ధి చేయడానికి రాష్ట్రప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్న విషయం మనందరికీ తెలుసు. తిరుపతిలో ఉన్న విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా రూపుదిద్దాలనే తాపత్రయంతోనే, గడచిన సంవత్సరం సెప్టెంబర్,1 వ తేదీన మన ప్రియతమ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ గారు అంకురార్పణ చేసి శంకుస్థాపన చేసారనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అదే రోజున అక్కడకు దగ్గరలో ఉన్న మన్నవరంలో రాష్ట్రప్రభుత్వం ద్వారా సేకరించినటువంటి దాదాపు 750 ఎకరాల భూమిలో ఎన్టీపీసీ, బీహెచ్ఈఎల్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యుత్ పరికరాల తయారీ స్థాపనకు కూడా శంకుస్థాపన చేసారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీని ద్వారా, దాదాపు ఆరు వేల మందికి ప్రత్యక్షంగానూ, ఇరవై ఐదు వేల నుండి ముప్పై వేల వరకు పరోక్షంగానూ ఉపాధి కల్పించడానికి అవకాశం కల్పించిన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో దాదాపు 74 ఆర్థిక మండళ్లు ఉన్నాయి. వీటియొక్క ఆశయమైన లక్ష కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టడం ద్వారా, దాదాపు 90 వేల మందికి ఉపాధిని కల్పించడానికి ఈ ప్రత్యేక ఆర్థిక మండళ్లు చేసిన కృషిని కూడా ఎంతైనా అభినందనీయం. ప్రత్యేక ఆర్థిక మండళ్లు అన్నీ దాదాపు ఆపరేషన్‌లోకి వచ్చే పరిస్థితులు ఇప్పుడు ఉన్నాయి. మరొక విషయం, కోస్టల్ కారిడార్‌లో పెట్రోలియం పరిశ్రమలు, కెమికల్ పరిశ్రమలు రావడం వల్ల తీరప్రాంతంలో ఉన్నటువంటి విమానాశ్రయాలను, నౌకాశ్రయాలను అభివృద్ధి చేయడానికి కాని, పరిశ్రమల స్థాపన కొరకు కాని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్త శుద్ధితో పని చేస్తుంది. దాదాపు 603చ.కిలోమీటర్ల తీరప్రాంతాన్ని కోస్టల్ కారిడార్‌గా తీసుకోవడం వల్ల రాష్ట్రంలో ఎన్నో వేల మందికి ఉపాధిని కల్పించడానికి దోహదపడుతుంది. కోస్టల్ కారిడార్ కోసం స్వదేశం నుండి కాని, విదేశాల నుండి కాని రూ.3,43,000కోట్లను తీసుకురావడం ద్వారా షుమారుగా 12లక్షల మందికి ఉపాధి కల్పించడానికి దోహదపడుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రైతాంగం విషయానికి వస్తే, రైతాంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈనాడు దాదాపు 28.22 లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నది. అదే విధంగా, 1.50లక్షల మందికి క్రొత్తగా ఉచిత విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఉచిత విద్యుత్తు కొరకు ఇప్పటికే కొంతమంది రైతులు దరఖాస్తులు పెట్టుకొని ఉన్నారు. ఉచిత విద్యుత్తు పథకం ఎగువ ప్రాంతాల రైతులకు ఎంతో దోహదకారిగా ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఉచిత విద్యుత్తు పథకం కోసం దాదాపు 1500కోట్ల యూనిట్ల విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. ఉచిత విద్యుత్తు పథకం కోసం దాదాపు రూ.6500కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుందంటే.. రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగం మీద ఉన్న అపారమైన గౌరవం, నమ్మకాన్ని తెలియజేస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సహకార రంగంలో రైతులకు ఎన్నడూ లేని విధంగా రూ.28,000 కోట్లను పరపతి ద్వారా అప్పులు ఇప్పించినటువంటి సందర్భం ఈనాడు ఉంది. 2004 వ సంవత్సరం వరకు రాష్ట్ర ప్రభుత్వం పరపతి ద్వారా రైతాంగానికి ఇచ్చింది రూ.9,000కోట్లు మాత్రమే. రూ.9,000కోట్ల నుండి రూ28,000కోట్లకు పెరిగిందంటే.. రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగం మీద ఉన్న అపారమైన నమ్మకం, గౌరవం అని మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

చేనేత కార్మికుల విషయానికి వస్తే, ఈనాడు చేనేత కార్మికుల పరిస్థితి ఎంత దీనంగా ఉందో మీకు తెలియనిది కాదు. అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఘోషించాము. అనేకసార్లు మనందరం ఆక్రోశించాము. చేనేత కార్మికులకు కూడా ఊరట కలిగించాలనే ఆశయంతోనే, 2010-11 వ సంవత్సరంలో రూ.312 కోట్ల చేనేత రుణాలను, చేనేత పరపతి సంఘాల బాకీలను రద్దు చేయాలనే ఉద్దేశ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం సఫలీకృతం చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇదే కాకుండా, చేనేత కార్మికులకు పింఛన్లు కూడా ఇవ్వడం జరుగుతోంది. సాధారణంగా 65 సంవత్సరాలు దాటిన వారికే రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు ఇస్తుంది. కాని, చేనేత వృత్తిని చేపట్టిన వారు త్వరగా అనారోగ్యానికి గురవుతున్నారనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని చేనేత కార్మికులకు 50 సంవత్సరాలకే పింఛన్లు ఇవ్వాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 85 వేల మందికి పింఛన్లు ఇస్తుంది. ఇటువంటి పరిస్థితులలో, రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆశయం కాని, ఆలోచన కాని, చిత్త శుద్ధిని కాని మనమెప్పుడూ శంకించకూడదని మనవి చేస్తున్నాను. చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద దాదాపు 65 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను.

పట్టణ ప్రాంతాల అభివృద్ధి విషయానికి వస్తే, గ్రామీణ ప్రాంతాలలో మనం చేస్తున్నటువంటి అభివృద్ధి ఒక ఎత్తు అయితే, పట్టణ ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందనే ఆలోచనతోనే జెఎన్‌యూఆర్‌యం అనే కేంద్ర పథకం ద్వారా 2011-12 సంవత్సరానికి 265 ప్రాజెక్టులను క్లియర్ చేయడం జరిగింది. వీటికి గాను రూ.12,525కోట్లు ఖర్చు పెట్టవలసిన పరిస్థితి ఉంది. దీనికి తోడు, ప్రపంచ బ్యాంకు నుండి రూ.1670కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అప్పు తీసుకువచ్చి పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు పెడుతోంది. ఈ సొమ్మును నగరాలలో త్రాగు నీటికి, మురికి కాలువల మరమ్మతులకు, మౌలిక వసతుల అభివృద్ధి కోసం ఖర్చు పెట్టాలని ఉద్దేశించింది. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుందని ధైర్యంగా, సగౌరవంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా, 13వ ఆర్థిక సంఘం గ్రాంటుగా ఇచ్చిన రూ.1919 కోట్లను కూడా రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇక రవాణా విషయానికి వస్తే, నగరాలతో సంబంధం లేకుండా దూరంగా ఉన్న ప్రాంతాలకు కూడా రవాణా సౌకర్యం కల్పించాలనే ఆశయంతోనే ఓఆర్ఆర్, ఎంఎంటియస్-2 పథకాలను కూడా చేపడుతోంది. అదే విధంగా, హైదరాబాదు నగరంలో రూ.12,130కోట్ల ఖర్చుతో అత్యంత జన సాంద్రత కలిగిన మూడు కారిడార్స్ పై 71 కిలోమీటర్ల మేర మెట్రో రైలు ప్రాజెక్టును నిర్మాణం చేయడం, నగరంలో ట్రాఫిక్‌ను తగ్గించడానికి ప్రభుత్వం చేపడుతున్న చక్కని కార్యక్రమాలలో ఒక భాగముని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా, రచ్చబండ కార్యక్రమంలో అనేకమంది నిరుపేదలు పింఛన్లు రాలేదనీ, ఇళ్లు మంజూరు కాలేదని వాటిని తీర్చమని వందలాది మంది ప్రత్యక్షం కావడం జరిగింది. వారంతా మాకు ఒక పెన్షన్ కావాలి, ఉండడానికి ఒక ఇల్లు కావాలి లేక ఆరోగ్యశ్రీ కార్డు కావాలని అడుగుతున్నారు తప్ప మన ఆస్తులను ఏమీ అడగడం లేదు. వారి ఆశయాలకు అనుగుణంగా, వారి కోర్కెలను నెరవేర్చాలనే ఆశయంతోనే రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో మరిన్ని మంచి పథకాలు తీసుకు రావడానికి ఇప్పటికే ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టడం జరుగుతోంది. రచ్చబండ కార్యక్రమం అనేది రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం, నిరుపేద జీవితాలకు అండగా నిలవడానికి ఎంతో దోహద పడుతుందని

ప్రగాఢంగా విశ్వసిస్తూ, అటు గ్రామీణ, ఇటు పట్టణ ప్రాంతాలలో నివసించే ప్రజానీకాన్ని సమన్వయంగా ముందుకు తీసుకెళ్లాలనే ఆశయంతో ఈ కార్యక్రమం చేస్తుంది.

పింఛన్ల విషయానికి వస్తే, రాష్ట్రంలో దాదాపు 65లక్షల మందికి ఈనాడు పెన్షన్లు ఇవ్వడం జరుగుతోంది. రచ్చబండ కార్యక్రమంలో ఇంకా కొంతమంది పెన్షన్లు ఇవ్వాలని కోరారు. అర్హులైనవారందరికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎవరిని కూడా తృణీకరించదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి గారి ఆలోచన, ఆశయం ఏమిటంటే.. అర్హులైన ప్రతివారికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని. ఏదైతే చెప్పామో ఖచ్చితంగా ప్రభుత్వం అది చేస్తుందనే భావన, నమ్మకం ప్రజలలో కలగడానికి వీలుగా ఆదర్శవంతంగా పని చేయాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు దూసుకు పోతుంది. రాబోయే రోజులలో ప్రభుత్వం మరిన్ని మంచి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా రాష్ట్రం మరింత ప్రగతి వైపు వెళ్లుతుందనీ, దీనికి మనందరం కూడా సహకరించాలని కోరుతున్నాను. మనందరి సలహాలు, సంప్రదింపుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం సజావుగా నడవడానికి దోహద పడుతుందని విజ్ఞప్తి చేస్తూ, నాకు ఇంతటి చక్కటి అవకాశం కల్పించినందుకు మీ అందరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

చివరిగా, నిన్నటి రోజున ఉభయ సభలను ఉద్దేశించి గవర్నరు గారు ప్రసంగించే సమయంలో జరిగిన సంఘటన మా హృదయాలను కలచి వేసింది. గవర్నరుగా, రాష్ట్ర ప్రథమ పౌరుడుగా అక్కడ మాట్లాడుతున్న సందర్భంలో, మనం సాధించాలనుకున్నది ఏదైనప్పటికీ, మనకున్న ఆవేశ, కావేశాలను ప్రక్కన పెట్టి ఒక పద్ధతిగా పోవాల్సిన పరిస్థితి మాని వారు చేసినటువంటి వికృతమైన చర్యలు కాని, వికారమైన వ్యవహారం కాని సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని మనవి చేస్తున్నాను. ఈనాడు మీకు జరిగింది, రేపు ఇంకొకరికి జరుగుతుందనే భావనను దృష్టిలో పెట్టుకొని, ఇటువంటి పరిస్థితులలో అందరూ ఏకోన్ముఖులై గట్టిగా ఉండి ఎవరైతే ఈ పరిస్థితికి కారకులు అయ్యారో, ఎవరైతే దీనికి కారణ భూతులయ్యారో వారందరూ కూడా శిక్షార్హులుగా ఉండాలని చెప్పి, రాబోయే రోజులలో ఇది మరల పునరావృతం కాకూడదని మనందరం ప్రతిన పూనాలని, ఈ సందర్భంగా తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు మరొకసారి నా హృదయ పూర్వక నమస్కృతులు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again on Monday, i.e. on 21-02-2011 at 10.00 a.m.

(Then the House adjourned at 1.30 p.m.)